కలం నిఘా
WWW.KALAMNIGHA.COM
తెలుగు దినపత్రిక
హైదరాబాద్ శనివారం 21 డిసెంబర్ 2024
సంపుటి: 14, సంచిక: 262 పేజీలు 8, వెల: 4.00
Published from : Hyderabad, Karimnagar, Nizamabad, Warangal, Vijayawada, Tirupati, Kurnool, Visakhapatnam

## లోక్‌సభ నిరవధిక వాయిదా



2

## బీఆర్‌ఎస్‌ది కచరా ప్రభుత్వం

ధరణిని వారి కుటుంబం కోసం తెచ్చారు

అసెంబ్లీలో బిఆర్ఎస్ తీరుపై మండిపడ్డ అక్బరుద్దీన్



2



# అసెంబ్లీలో గూండాయిజం.. రౌడీయిజం చెల్లదు

**ధరణి పేరుతో జరిగిన అక్రమాలపై ఫోరెన్సిక్ విచారణ**

**25 వేల ఎకరాల అసైన్డ్ భూముల బదలాయింపు**

**లక్షన్నర కోట్ల విలువైన భూముల గోల్ మాల్**

**ఇబ్రహీంపట్నం పరిధిలో 10 వేల ఎకరాలు అన్యాక్రాంతం**

**సభలో మంత్రి పొంగులేటి వెల్లడి**

**హైదరాబాద్ డిసెంబర్ 20(నిఘా న్యూస్):** తెలంగాణలో ధరణి పోర్టల్ తీసుకొచ్చి అక్రమాలకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకునేందుకు ప్రభుత్వం సిద్ధమైంది. ఇప్పటికే ఈ చట్టాన్ని రద్దు చేసి భూ భారతీ తీసుకొచ్చిన ప్రభుత్వం ఇప్పుడు ధరణి అక్రమాలపై దృష్టి పెట్టింది. ఈ చట్టం పేరుతో చేసిన కబ్జాలను వెలుగులోకి తీసుకొచ్చేందుకు ఫోరెన్సిక్ విచారణ చేస్తున్నట్టు సభలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రకటించారు. 'ధరణి'పై పూర్తి స్థాయిలో విచారణ జరిపిస్తామని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో లక్షా 50 వేల కోట్ల విలువ చేసే భూములు చేతులు మారాయని మంత్రి పొంగులేటి ఆరోపించారు. లిటిగేషన్‌లో ఉన్న భూములను పార్ట్-బీ లో పెట్టి ఆ భూములను సక్రమం చేసుకున్నారని దోచిన భూములను బీఆర్ఎస్ నేతలు తమ అస్మదీయులకు విచ్చలవిడిగా రిజిస్ట్రేషన్లు చేశారన్నారు. కొన్నిచోట్ల భూములకు యజమానులు ఇక్కడ లేరని .. దేశ విభజన సమయంలో పాకిస్తాన్ వెళ్లిపోయారని, అధికారులు నో అబ్జెక్షన్ అని చెప్పారంటూ ఆ భూములను కూడా కాజేశారని పేర్కొన్నారు. ధరణి వల్ల అక్రమంగా రిజిస్ట్రేషన్ అయిన భూమి ముగ్గురు, నలుగురు వ్యక్తులు మీద మాత్రమే బదలాయింపు అయిందని ఆరోపించారు. ధరణి పేరుతో నిరుపేదల ఆస్తులను కూడా కొల్లగొట్టారన్నారు. అలాగే ధరణి వల్ల సుమారు 25 వేల ..మిగతా 2లో

# కబ్జా ఆలోచనొస్తే... జైలు గుర్తుకు రావాలి

## రెవెన్యూ సదస్సులలో ఇప్పటి వరకు 95,200 పిటిషన్లు



- తప్పుడు సర్వేలు జరిగాయని లక్షల మంది ఫిర్యాదు
- సెంటు భూమి కబ్జా చేసినా తాట తీస్తాం
- భూములు కబ్జా చేయకుండా కొత్త చట్టం
- భూ కబ్జాలు మోసాలు బెదిరింపులు చేస్తే కఠిన శిక్షలు
- రెవెన్యూ సదస్సులో సీఎం చంద్రబాబు హెచ్చరిక

**విజయవాడ డిసెంబర్ 20(నిఘా న్యూస్):** సెంటు భూమి కబ్జా చేసినా తాట తీస్తాం. జాగ్రత్తగా ఉండాలని ముఖ్యమంత్రి చంద్రబాబు హెచ్చరించారు. కృష్ణా జిల్లా ఈడ్పుగల్లులో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో సీఎం మాట్లాడారు. ఇతరుల భూములు కబ్జా చేయకుండా కొత్త చట్టం తెచ్చామని, భూ కబ్జాలు, మోసాలు, బెదిరింపులు చేస్తే కఠిన శిక్షలు ఉంటాయని స్పష్టం చేశారు. 'వీరి తాత, తండ్రుల కష్టార్జితం వీరికే దక్కాలి. కబ్జా చేయాలనుకున్న భూమి కనిపిస్తే చాలు. జైలు గుర్తుకు రావాలి. తప్పుడు సర్వేలు జరిగాయని లక్షల మంది ఫిర్యాదు చేశారు. సర్వే వల్ల సెంటు, రెండు సెంట్ల భూమి పోయిందని ఫిర్యాదులు వస్తున్నాయన్నారు. భూమి గురించి వచ్చే ప్రతి ఫిర్యాదునూ పరిష్కరిస్తాం. భూమి కొలతల్లో తేడాలు, సర్వే నెంబర్లలో తేడాలు పరిష్కరిస్తాం. వారసుల పేర్లు సరిగా ఉండేలా చూస్తాం. అన్నీ సరిచేసి వీరికు పట్టాదారు పాస్‌బుక్ ఇస్తాం. పట్టాదారు పాస్‌బుక్‌లో క్యూఆర్ కోడ్ ఇస్తాం. అన్ని గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నాం. ఇప్పటి వరకు 95,200 పిటిషన్లు వచ్చాయి. జనవరి 9 వరకు రెవెన్యూ సదస్సులు జరుగుతాయి. సదస్సుల్లో ఇప్పటి వరకు ..మిగతా 2లో



# జమిలి బిల్లు... జేపీసీకి అప్పగింత

**సంయుక్త పార్లమెంటరీ స్థాయి సంఘం కమిటీలో**

**మొత్తం 39 మంది ఎంపీలు**

**లోక్‌సభలో ఆమోదం పొందిన తీర్మానం**

**న్యూఢిల్లీ డిసెంబర్ 20 (నిఘా న్యూస్):** ఒకేసారి లోక్‌సభ, అసెంబ్లీలకు ఎన్నికలు నిర్వహించే అంశంపై రూపొందిన జమిలి బిల్లును పార్లమెంటరీ స్థాయి సంఘానికి పంపాలని శుక్రవారం లోక్‌సభ తీర్మానం పాస్ చేసింది. సభను నిరవధికంగా వాయిదా వేయడానికి ముందు రెండు బిల్లులను జేపీసీకి పంపేందుకు తీర్మానాన్ని లోక్‌సభ ఆమోదించింది. న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్ తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. అయితే రెండు రోజుల క్రితం జమిలి ఎన్నికల బిల్లుకు లోక్‌సభలో ఆమోదం దక్కిన విషయం తెలిసిందే. అయితే పార్లమెంటరీ స్థాయి సంఘంలో ఉండే సభ్యుల వివరాలను పంపించాలని రాజ్యసభను మంత్రి కోరారు. సంయుక్త పార్లమెంటరీ స్థాయి సంఘం కమిటీలో మొత్తం 39 మంది ఎంపీలు ఉంటారు. దాంట్లో 27 మంది లోక్‌సభ, 12 మంది రాజ్యసభ సభ్యులు ఉండనున్నారు. మాజీ కేంద్ర మంత్రి అనురాగ్ ఠాకూర్, పీపీ చౌదరీ, ప్రియాంకా గాంధీలు లోక్‌సభ నుంచి ఆ కమిటీలో ఉన్నారు. జమిలి ఎన్నికలకు సంబంధించిన రెండు బిల్లులపై జేపీసీలో చర్చిస్తారు.

## ఈ-కార్ రేస్‌పై బీఆర్‌ఎస్ భవన్‌లో చర్చిద్దామా!

**బీఆర్ఎస్‌కు సీఎం రేవంత్ రెడ్డి సవాల్**



**హైదరాబాద్ డిసెంబర్ 20 (నిఘా న్యూస్):** తెలంగాణలో ఫార్ములా ఈ కార్ రేస్ వ్యవహారంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై ఏసీబీ కేసు నమోదు చేసిన నేపథ్యంలో సంచలనం రేకెత్తిస్తోంది. గత రెండు రోజులుగా ఈ వ్యవహారం రాష్ట్రంలో హాట్ టాపిక్‌గా మారింది. తాజాగా, తెలంగాణ అసెంబ్లీలో ఈ వ్యవహారంపై సీఎం రేవంత్ రెడ్డి స్పందించారు. ఈ వ్యవహారంలో చర్చించేందుకు రావాలన్న కేటీఆర్ సవాల్‌పై స్పందించారు. ఈ కార్ రేస్‌పై సభలో చర్చించాలని కేటీఆర్ ..మిగతా 2లో

## కేటీఆర్‌కు హైకోర్టులో ఊరట

**పది రోజుల వరకూ అరెస్టు చేయవద్దని ఆదేశాలు**

**కౌంటర్ దాఖలు చేయాలని ప్రభుత్వాన్ని ఆదేశించిన హైకోర్టు**

**హైకోర్టులో కేటీఆర్ క్వాష్ పిటిషన్‌పై విచారణ**



**హైదరాబాద్ డిసెంబర్ 28 (నిఘా న్యూస్):** స్పాన్సర్ వెనక్కి జరిగినప్పుడు, ఈవెంట్ నిర్వహించకపోతే హైదరాబాద్ ఇమేజ్ డ్యామేజ్ అవుతుందనే ఈ నిర్ణయం జరిగిందని కేటీఆర్ తరపు లాయర్ హైకోర్టు దృష్టికి తీసుకెళ్లారు. 18 నాడు ఫిర్యాదు వస్తే 19 నాడు చేశారు.ఎలాంటి ప్రాథమిక దర్యాప్తు చేయకుండా చేశారన్నారు. ఫార్ములా ఈ కార్ రేసింగ్ లో అక్రమాలు జరిగినట్టు ప్రాథమిక దర్యాప్తు లేదని వాదించారు. 2023..మిగతా 2లో



## ఆరు కోచ్‌లుగా మెట్రోను పెంచే యత్నం

**ప్రస్తుతం మూడు కోచ్‌లతో నడుస్తోన్న హైదరాబాద్ మెట్రో**

**ప్రతిరోజు ఐదు లక్షల మంది ప్రయాణం**

**అసెంబ్లీలో మంత్రి శ్రీధర్ బాబు ప్రకటన**

**హైదరాబాద్ డిసెంబర్ 20 (నిఘా న్యూస్):** హైదరాబాద్ మెట్రో రైలు కొద్దికాలంలోనే విశేష ప్రజాదరణ పొందింది. ట్రాఫిక్, కాలుష్య రహితమైన ప్రయాణాన్ని అందిస్తూ విభిన్నవర్గాలకు చేరువైంది. ప్రయాణికులకు మెరుగైన రవాణా అందిస్తూ రికార్డులు క్రియేట్ చేస్తోంది. నిత్యం 5 లక్షల మందికి పైగా ప్రయాణికులను తమ గమ్యస్థానాలకు చేరవేస్తోంది హైదరాబాద్ మెట్రో ఏడేళ్లు పూర్తి చేసుకున్న హైదరాబాద్ మెట్రో ఎన్నో మైలురాళ్లను క్రియేట్ చేసింది. ఏడేళ్ల క్రితం భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ చేతుల మీదుగా ప్రారంభమైన హైదరాబాద్ మెట్రో రైలులో ఇప్పటివరకు 63 కోట్ల మందికి పైగా ప్రయాణం చేశారు. సగటున ప్రతిరోజు 4.75 లక్షల మంది మెట్రో ప్రయాణం చేస్తుండగా, గరిష్టంగా 5.63 లక్షల మంది ప్రయాణికులుగా జర్నీ చేసినట్లు గణాంకాలు చెబుతున్నాయి. మెట్రో ప్రాజెక్టుల్లో ఢిల్లీ మెట్రో ప్రథమ స్థానంలో ఉంటే ..మిగతా 2లో



# భూభారతిపై చర్చించకుండా అడ్డు

**బిఆర్ఎస్ సభ్యుల తీరు దారుణం**

**ప్రజలు బుద్ధి చెప్పినా మారని వైఖరి**

**మండిపడ్డ మంత్రి పొంగులేటి**

**హైదరాబాద్ డిసెంబర్ 20 (నిఘా న్యూస్):** గతంలో చేసిన తప్పులను సరిదిద్దుకోకుండా భారాస సభ్యులు వక్రబుద్ధితో వ్యవహరిస్తున్నారని తెలంగాణ రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి విమర్శించారు. శాసనసభలో భూ భారతి బిల్లుపై చర్చ సందర్భంగా మంత్రి మాట్లాడారు. ఫార్ములా ఈ-రేసు అంశంపై చర్చకు భారాస సభ్యులు పట్టుబట్టడంతో పాటు స్పీకర్ పోడియం వైపు దూసుకెళ్లేందుకు యత్నించారు. ఈ క్రమంలో వారి ఆందోళనల మధ్యే భూ భారతి బిల్లుపై పొంగులేటి తన ప్రసంగాన్ని ..మిగతా 2లో



## లోక్‌సభ నిరవధిక వాయిదా

న్యూఢిల్లీ డిసెంబర్ 20 (నిఘా న్యూస్): లోక్‌సభ శుక్రవారం నిరవధిక వాయిదా పడిరది. విపక్ష సభ్యుల ఆందోళన నేపథ్యంలో స్పీకర్ ఓం బిర్లా సభను నిరవధికంగా వాయిదా వేస్తున్నట్లు ప్రకటించారు. ఆ సమయంలో ప్రధాని మోదీ సభలో ఉన్నారు. మరో వైపు ఇవాళ ఉదయం పార్లమెంట్ ఆవరణలో ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్ద .. ఇండియా కూటమి ఎంపీలు నిరసన చేపట్టారు. అంబేద్కర్‌పై కేంద్ర మంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలను ఇండియా కూటమి నేతలు తప్పుపట్టారు. షా క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. అంబేద్కర్‌ను అవమానించిన షా రాజీనామా చేయాలని ఇవాళ విజయ్ చౌక్ వద్ద విపక్ష ఎంపీలు ఆందోళన చేపట్టారు. జమిలి ఎన్నికల బిల్లును జేపీసీకి లోక్‌సభ రిఫర్ చేసింది. మరో వైపు విపక్ష సభ్యుల ఆందోళన నేపథ్యంలో రాజ్యసభను 12 గంటల వరకు వాయిదా వేశారు. జమిలి ఎన్నికల ముసాయిదాను జేపీసీకి పంపాలన్న తీర్మానాన్ని ప్రవేశపెట్టాలని స్పీకర్ బిర్లా.. న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్‌ను కోరారు. మరో వైపు సభలో విపక్షాలు జైభీం అంటూ కేకలు పెట్టారు. పార్లమెంట్ గేటు వద్ద ఆందోళనలు, నిరసనలు చేపట్టరాదు అని స్పీకర్ బిర్లా ఆదేశించారు. విపక్ష సభ్యుల ఆందోళనల నేపథ్యంలో స్పీకర్ సభను నిరవధిక వాయిదా వేశారు.

## భూభారతిపై చర్చించకుండా అడ్డు

మొదటి పేజీ తరువాయి...

కొనసాగించారు. 'భారాస సభ్యులు భూ భారతి బిల్లును ఆమోదించకుండా అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారు. వారి తీరు సభ్యసమాజం సిగ్గుపడేలా ఉంది. సభలో గూండాగిరి, దౌర్జన్యం, రౌడీయిజం లేకుండా స్పీకర్ చర్యలు చేపట్టాలి. భారాస హయాంలో తీసుకొచ్చిన 'ధరణి' పోర్టల్ తప్పులతడకగా ఉందని కేసీఆర్‌కు తెలుసు. ఆయన 80వేల పుస్తకాలు చదివారు. పుస్తకాలను క్షుణ్ణంగా పరిశీలించి ధరణి పోర్టల్ రూపొందించారని అనుకునేవాళ్లం. ఆ చట్టానికి మూడేళ్లకే వందేళ్లు నిండాయి. ఇందిరమ్మ రాజ్యంలో 1971లో చేసిన చట్టం.. 49 ఏళ్లుగా ప్రజల్లో ఉంది. భూ భారతి బిల్లుకు సంబంధించి భారాస ఎమ్మెల్యే హరీశ్‌రావు అనేక సూచనలు ఇచ్చారు. ఈ బిల్లు సభలో ప్రవేశపెట్టినప్పుడు ప్రధాన ప్రతిపక్ష నేత కేసీఆర్ కూడా సూచనలు చేస్తారని ఆశించాం. అవి చట్టంలో పొందుపరచాలని భావించాం. కేసీఆర్ రాలేదు.. సభలో ఉన్నవాళ్లు ఈరకంగా గొడవ చేస్తున్నారు. భారాస చిల్లర వేషాలను ప్రజలు హర్షించరు' అని పొంగులేటి వ్యాఖ్యానించారు. అంతకుముందు హరీశ్‌రావు తీరుపై స్పీకర్ ప్రసాద్‌కుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. భారాస సభ్యుల ఆందోళన సందర్భంగా స్పీకర్ మాట్లాడారు. 'హరీశ్‌రావు తీరు రాష్ట్ర ప్రజలకు తీరని అన్యాయం చేసేలా ఉంది. సభను తప్పుదోవ పట్టించడం సరికాదు. భూ భారతి ముఖ్యమైన బిల్లు. ప్రజలకు సంబంధించిన బిల్లులపై చర్చల సమయంలో ఇలా ప్రవర్తించడం సరికాదు. ఈ బిల్లు ఇష్టం లేదా? రైతులకు సాయం చేయడం ఇష్టం లేదా?' అని స్పీకర్ ఆగ్రహం వ్యక్తం చేశారు.



## మానవ తప్పిదం వల్లే కూలిన హెలీకాప్టర్

### బిపిన్ రావత్ మృతిపై రిపోర్టు

న్యూఢిల్లీ డిసెంబర్ 20 (నిఘా న్యూస్): త్రివిధ దళాధిపతి జనరల్ బిపిన్ రావత్ ప్రయాణిస్తున్న ఎంఐ 17 వీ5 హెలికాప్టర్ 2021 డిసెంబర్ 8వ తేదీన ప్రమాదానికి గురైన విషయం తెలిసిందే. ఆ ఘటనలో మొత్తం 12 మంది మరణించారు. బిపిన్ రావత్ భార్య మధులిక రావత్ కూడా ఆ ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయారు. తమిళనాడులోని కూనూరులో ఆ ఘటన జరిగింది. ఆ ప్రమాదం పట్ల రక్షణశాఖ స్థాయి సంఘం కమిటీ నివేదికను తయారు చేసింది. ఆ నివేదికను గురువారం లోక్‌సభలో ప్రవేశపెట్టారు. మానవ తప్పిదం వల్ల ఎంఐ-17 హెలికాప్టర్ కూలినట్లు రిపోర్టులో వెల్లడిరచారు. 2017 నుంచి 2022 వరకు భారతీయ వైమానిక దళానికి చెందిన 34 ప్రమాదాలు జరిగినట్లు స్టాండిరగ్ కమిటీ రిపోర్టులో పేర్కొన్నారు. ఇక 2021-2022లో జరిగిన 9 ప్రమాదాల్లో.. డిసెంబర్ 8వ తేదీన మానవ ప్రమాదం వల్ల ప్రమాదం జరిగినట్లు తెలిపారు.

# అసెంబ్లీలో గూండాయిజం.. రౌడీయిజం చెల్లదు



మొదటి పేజీ తరువాయి...

ఎకరాల అసైన్డ్ భూములు అన్యాక్రాంతమయ్యాని ప్రభుత్వం భావిస్తోంది. ఒక్క ఇబ్రహీంపట్నం పరిధిలోనే 10 వేల ఎకరాలు అన్యాక్రాంతం చేశారని ప్రభుత్వ వర్గాలంటున్నాయి. అక్కడ ఎకరా రూ.10 కోట్ల విలువ ఉంటుందని న్యాక్రాంతమైన 25 వేల ఎకరాల భూముల మొత్తం విలువ రూ.2.50 లక్షల కోట్లుగా అంచనా వేస్తున్నారు. ధరణి మసుగులో జరిగిన భూ ఆక్రమనలన్నీ బయట పెడతామని, దీని వెనకాల ఎంత పెద్దవారున్నా వదిలే ప్రసక్తేలేదని ఇప్పటికే పలు సందర్భాలలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి చెప్పారు. గత పదేళ్లలో చోటు చేసుకున్న భూ ఆక్రమణల మీద సమగ్ర విచారణ చేయడానికి సిట్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. అసెంబ్లీలో దీనిపై ప్రకటన చేయలేదు కానీ రేపో మాపో ఉత్తర్వులు జారీ చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి. గతంలో చేసిన తప్పులను సరిదిద్దుకోకుండా భారాస సభ్యులు వక్రబుద్ధితో వ్యవహరిస్తున్నారని తెలంగాణ రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి విమర్శించారు. 'భారాస సభ్యులు భూ భారతి బిల్లును ఆమోదించకుండా అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారు. వారి తీరు సభ్యసమాజం సిగ్గుపడేలా ఉంది. సభలో గూండాగిరి, దౌర్జన్యం, రౌడీయిజం లేకుండా స్పీకర్ చర్యలు చేపట్టాలి. భారాస హయాంలో తీసుకొచ్చిన ధరణి పోర్టల్ తప్పులతడకగా ఉందని కేసీఆర్‌కు తెలుసు. ఆయన 80 వేల పుస్తకాలు చదివారు. పుస్తకాలను క్షుణ్ణంగా పరిశీలించి ధరణి పోర్టల్ రూపొందించారని అనుకునేవాళ్లం. ఆ చట్టానికి మూడేళ్లకే వందేళ్లు నిండాయి. ఇందిరమ్మ రాజ్యంలో 1971లో చేసిన చట్టం. 49 ఏళ్లుగా ప్రజల్లో ఉంది. భూ భారతి బిల్లుకు సంబంధించి భారాస ఎమ్మెల్యే హరీశ్‌రావు అనేక సూచనలు ఇచ్చారు. ఈ బిల్లు సభలో ప్రవేశపెట్టినప్పుడు ప్రధాన ప్రతిపక్ష నేత కేసీఆర్ కూడా సూచనలు చేస్తారని ఆశించాం. అవి చట్టంలో పొందుపరచాలని భావించాం. కేసీఆర్ రాలేదు. సభలో ఉన్నవాళ్లు ఈరకంగా గొడవ చేస్తున్నారు. భారాస చిల్లర వేషాలను ప్రజలు హర్షించరని పొంగులేటి వ్యాఖ్యానించారు. అంతకుముందు హరీశ్‌రావు తీరుపై స్పీకర్ ప్రసాద్‌కుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. భారాస సభ్యుల ఆందోళన సందర్భంగా స్పీకర్ మాట్లాడారు. 'హరీశ్‌రావు తీరు రాష్ట్ర ప్రజలకు తీరని అన్యాయం చేసేలా ఉంది. సభను తప్పుదోవ పట్టించడం సరికాదు. భూ భారతి ముఖ్యమైన బిల్లు. ప్రజలకు సంబంధించిన బిల్లులపై చర్చల సమయంలో ఇలా ప్రవర్తించడం సరికాదు. ఈ బిల్లు ఇష్టం లేదా, రైతులకు సాయం చేయడం ఇష్టం లేదా అని స్పీకర్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

## కబ్జా ఆలోచనొస్తే... జైలు గుర్తుకు రావాలి

మొదటి పేజీ తరువాయి...

3లక్షల మంది పాల్గొన్నారు' అని సీఎం తెలిపారు. ఇదిలావుంటే ధాన్యం సేకరణలో ఎక్కడా తప్పు జరగడానికి వీల్లేదని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. కృష్ణా జిల్లా పెనమలూరు నియోజకవర్గంలో ఆయన పర్యటించారు. గంగూరు, ఈడుపుగల్లు గ్రామాలకు వెళ్లారు. గంగూరు రైతు సేవా కేంద్రం వద్ద ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. తేమశాతం నిర్ధరణ చేసే మిషన్ పనితనంపై ఆరా తీశారు. సిబ్బంది, రైతులు, అధికారులతో మాట్లాడారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. ఐవీఆర్ఎస్ ద్వారా రైతుల నుంచి తానే అభిప్రాయాలు సేకరిస్తానని చెప్పారు. అధికారుల నుంచి తనకు కావాల్సింది డాక్యుమెంటేషన్ కాదని పేర్కొన్నారు. రైతులకు సేవ చేసే విషయంలో ఇంప్రూవ్‌మెంట్ కనిపించాలని చెప్పారు. ఎక్కడ తప్పు జరిగినా కఠిన చర్యలు ఉంటాయని చెప్పారు. తేమ శాతం, ఇతరత్రా అంశాల్లో కచ్చితత్వం ఉండాలని ఆదేశించారు. రైతులకు ఐవీఆర్ఎస్‌పై స్వయంగా అవగాహన కల్పించారు.. దాని ద్వారా ఫీడ్‌బ్యాక్ పంపాలని సూచించారు. తేమశాతంలో సేవాకేంద్రం వద్ద ఎంత రీడిరగ్ వస్తే మిల్లు వద్ద కూడా అంతే రీడిరగ్ రావాలని.. కానీ దానిలో మార్పు ఉంటే చర్యలు తీసుకుంటామని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హెచ్చరించారు. ఈ సందర్భంగా అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. కృష్ణా జిల్లా గంగూరులో రైతు సేవాకేంద్రాన్ని సీఎం చంద్రబాబు, మంత్రులు నాదెండ్ల మనోహర్, కొల్లు రవీంద్ర శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా సేవ కేంద్రంలో ఓ రైతుతో సీఎం చంద్రబాబు మాట్లాడారు. రైతు నుంచి ధాన్యం ఎలా సేకరిస్తారో సీఎంకు సేవాకేంద్రం సిబ్బంది చూపించారు. ధాన్యం తాను ఎలా అమ్ముతున్నది సీఎం చంద్రబాబుకు రైతు ఆకునూరి సాంబశివరావు వివరించారు. గత ఏడాది కంటే ఈ ఏడాది పంట చాలా బాగా పండిరదని రైతు వెల్లడిరచారు. మిషన్ కోత వల్ల రూ. 5, 6 వేలు ఎకరానికి ఈ ఏడాది కలిసి వచ్చిందని రైతు తెలిపారు. దీనికి దిగుబడి పెరగడం కూడా కారణమని రైతు సాంబశివరావు తెలిపారు. గడ్డిని బయోఫ్యూయల్ ఎ÷%-%లాంట్ వాళ్లు తీసుకుంటే మరో రూ.5వేలు వరకూ వస్తుందని రైతు తెలిపారు. గతంలో మనుషులు కోస్తే ఎకరానికి రూ. 6వేలు కోతకు, మరో రూ. 6వేలు కుప్ప వేయడానికి అయ్యేదని రైతు తెలిపారు. తొలకానికి మరో రూ. 3 వేలు ఖర్చు అయ్యేదని అన్నారు. ఈ లెక్కన అన్ని కలుపుకుని మనుషుల ద్వారా వ్యవసాయం చేస్తే రూ. 25వేలు దాకా ఖర్చు వచ్చేదని చెప్పారు. ధాన్యం డబ్బుల్లో కోత లేదు.. డబ్బులు కరెక్టుగానే వస్తున్నాయని చెప్పారు. ఇప్పుడు ఉన్న వ్యవస్థ బాగానే పనిచేస్తోందని అన్నారు. కోత మిషన్లు బయటనుంచి వస్తున్నాయని వివరించారు. ప్రోక్యూర్మెంట్‌కు షెడ్యూలింగ్ మొత్తం ఒకటిగా లేదా... వేర్వేరుగా పంట కోత కోస్తే పార్ట్ షెడ్యూలింగ్ ఇస్తామని సీఎం చంద్రబాబుకు సేవాకేంద్రం సిబ్బంది వివరించారు. రైతుకు దిగుబడి ఎంత వస్తుందో కూడా నమోదు కావాలని అధికారులకు సీఎం చంద్రబాబు సూచించారు. ఎవరి దగ్గరైనా బాగా పంట పండితే సాగు పద్ధతులు ఏంటో తెలుసుకోవాలని సీఎం చంద్రబాబు సూచించారు. వరి పంట వేసే రకం తినగలిగేది అయి ఉండాలని సీఎం చంద్రబాబు సూచించారు. టెక్నాలజీని ఉపయోగించుకొని ఏ గ్రామంలో ఎంత ప్రోడక్టివిటీ వచ్చిందో చెప్పాలని అన్నారు. ధాన్యం తేమశాతాన్ని ఎలా గణిస్తారో స్వయంగా సీఎం చంద్రబాబు పరిశీలించారు. సీజన్ ముందు అన్ని మిషన్లను తేమ విషయంలో క్యాలిబ్రేట్ చేస్తామని అధికారులు సీఎం చంద్రబాబుకు వివరించారు.






## బీఆర్ఎస్‌ది కచరా ప్రభుత్వం

హైదరాబాద్ డిసెంబర్ 20(నిఘా న్యూస్): ధరణి ఓ కుటుంబం కోసం తెచ్చిందని, దాంతో ప్రజలు ఎలాంటి లబ్ధి పొందలేదని ఎంఐఎం సభ్యుడు అక్బరుద్దీన్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఫార్ములా ఈ-రేసు అంశంపై చర్చకు భారాస సభ్యులు పట్టుబట్టడంతో పాటు స్పీకర్ పోడియం వైపు దూసుకెళ్లేందుకు యత్నించడంతో సభలో కాసేపు గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయి. భారాస సభ్యుల తీరును ఎంఐఎం ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఒవైసీ తప్పుబట్టారు. ఈ రోజు సభలో జరిగింది పదేళ్ల భారాస పాలనను తెలియజేస్తోందని వ్యాఖ్యానించారు. సభ్యులు ప్రజల సమస్యలు ప్రస్తావించేందుకు సభకు వస్తారని.. ఇలా ఆందోళన చేసేందుకు కాదన్నారు. పదేళ్ల భారాస పాలన.. కచరా గవర్నెన్స్ అని ఘాటు వ్యాఖ్యలు చేశారు. 'ఇవాళ సభలో జరిగింది భారాస సంస్కృతికి నిదర్శనం. భారాస సభ్యులకు కేసీఆర్ బోధించింది ఇదేనా, ధరణి.. ఒక కుటుంబం కోసం.. ఒక పార్టీ కోసమే తెచ్చారు. భూముల ఆడిటింగ్ జరగాలని పదేళ్లుగా డిమాండ్ చేస్తున్నా. నా డిమాండ్‌ను భారాస ఏనాడూ పట్టించుకోలేదు. కాంగ్రెస్ ప్రభుత్వమైనా భూముల ఆడిటింగ్ చేయాలి' అని అక్బరుద్దీన్ కోరారు. సభలో చర్చ కొనసాగుతుండగానే భారాస సభ్యులు వాకౌట్ చేశారు. సభలో భారాస సభ్యుల తీరు ఏమాత్రం బాగోలేదని సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. భారాస నేతలు పదేళ్ల పాటు తెలంగాణ ప్రజల గొంతు నొక్కేశారని మండిపడ్డారు. 'మా గొంతు నొక్కే అధికారం విరికు ఎవరిచ్చారు. తప్పుడు కేసు పెట్టారని కేటీఆర్ భావిస్తే నిరాహార దీక్ష చేయవచ్చు కదా, అలా చేస్తే కనీసం సానుభూతి అయినా వస్తుందని కూనంనేని అన్నారు.

## ఈ-కార్ రేస్‌పై బీఆర్ఎస్ భవన్‌లో చర్చిద్దామా!

మొదటి పేజీ తరువాయి...

ఇంతకాలం ఎందుకు అడగలేదని ప్రశ్నించారు. 'ఈ కార్ రేస్ ప్రతినిధులు వచ్చి నన్ను కలిశారు. రూ.600 కోట్లు పెండిరగ్ నిధులు రావాల్సి ఉంది. ఇవ్వమని అడిగారు. మీరు ఊ.. అంటే మరోసారి రేసింగ్ నిర్వహిస్తామని చెప్పారు. ఎఫ్ఈవో ప్రతినిధులు వచ్చి కలిసిన తర్వాతే ఈ వ్యవహారం వెలుగులోకి వచ్చింది.' అని రేవంత్ వెల్లడిరచారు. 'హెచ్ఎండీఏ ఖాతాలోని రూ.కోట్ల నిధులు లండన్‌లోని కంపెనీకి నేరుగా ఎలా వెళ్తాయి. నిర్వాహకులతో కేటీఆర్ కుదుర్చుకున్న ఒప్పందం విలువ రూ.600 కోట్లు. మిగతా డబ్బు కోసం వాళ్లు వచ్చినప్పుడే ఈ విషయం నా దృష్టికి వచ్చింది. ఓఆర్ఆర్ అమ్మినా, హెచ్ఎండీఏ నిధులు కాజేసినా అడగవద్దన్నట్లు మాట్లాడుతున్నారు. నేను జాగ్రత్త పడడం వల్ల రూ.450 కోట్లు మిగిలాయి. ఈ కార్ రేసింగ్ వ్యవహారంపై ఏసీబీ విచారణ సాగుతోంది. కేటీఆర్ క్వాష్ పిటిషన్‌పై హైకోర్టులో విచారణ సాగుతోంది కాబట్టి ఎక్కువ వివరాలు వెల్లడిరచలేను. న్యాయపరంగా చిక్కులు లేకుంటే ఈ వ్యవహారంపై ఎక్కడైనా, ఎప్పుడైనా చర్చకు సిద్ధం. అవసరమైతే బీఆర్ఎస్ కార్యాలయానికి వెళ్లైనా చర్చిస్తాం. రూ.55 కోట్లు చిన్న విషయం కాదు.' అని రేవంత్ పేర్కొన్నారు. కాగా, ఈ ఫార్ములా కార్ రేస్ వ్యవహారం రాష్ట్రవ్యాప్తంగా సంచలన కలిగిస్తోంది. దీనికి సంబంధించి కేటీఆర్‌పై ఏసీబీ కేసు నమోదు చేయగా అసలది కేసే కాదని ఇది ఓ చిల్లర కేసని బీఆర్ఎస్ నేతలు మండిపడ్డారు. ఫార్ములా వన్ ఈ కార్ రేస్ వ్యవహారంపై సమాధానం చెప్పేందుకు తాను సిద్ధంగా ఉన్నానని, అయినా ప్రభుత్వం వెనకడుగు వేస్తోందని కేటీఆర్ ధ్వజమెత్తారు. 'హైదరాబాద్‌ను ఇన్నోవేషన్, రీసెర్చ్, మ్యానుఫాక్చరింగ్ హబ్ కావాలనే ఉద్దేశంతోనే ఈ కార్ రేస్ నిర్వహించాం. తాము తొలుత ఫార్ములా - 1తో సంప్రదిస్తే వారు రామన్నారు. ఎన్నో తంటాలు పడి ఒప్పించాం. 2023లో ఫిబ్రవరిలో మేము నిర్వహించిన రేస్ చూసి కేంద్ర మంత్రులు, బడా పారిశ్రామిక వేత్తలు సైతం మెచ్చుకున్నారు. రేవంత్ సర్కార్ కుంభకోణం, లంబకోణం అని కేబినెట్‌లో ఏదో సాధించినట్లు లీకులిస్తున్నారు. అని మండిపడ్డారు.





## ఆరు కోచ్‌లుగా మెట్రోను పెంచే యత్నం

మొదటి పేజీ తరువాయి...

హైదరాబాద్ మెట్రో మూడోస్థానంలో కొనసాగుతోంది. పబ్లిక్ ట్రాన్స్‌పోర్ట్ సిస్టంలో మెట్రో రైళ్లు బ్యాక్ బోన్‌గా ఉంటున్నాయి. ప్రారంభంలో మెట్రో ప్రయాణాలపై అంతగా ఆసక్తి చూపని నగరవాసులు. ఆ తర్వాత మెల్ల మెల్లగా మెట్రో ప్రయాణం వైపు మ్నొగ్గు చూపారు. ప్రస్తుతం ఎల్బీనగర్-మియాపూర్, నాగోల్-రాయదుర్గం, జేబీఎస్-ఎంజీబీఎస్ మూడు కారిడార్లలో సేవలందిస్తోంది హైదరాబాద్ మెట్రో. ప్రస్తుతం మూడు కారిడార్లలోనూ ప్రయాణికుల రద్దీ ఎక్కువగానే ఉంటోంది. హైదరాబాద్ మహానగరంలో పెరుగుతున్న ట్రాఫిక్ సమస్యను అధిగమిస్తూ, వేగంగా ప్రయాణించేందుకు ఎక్కువ శాతం మెట్రోను ఆశ్రయిస్తున్నారు. వీరితోడు ఉద్యోగులు, విద్యార్థులు సైతం ప్రయాణాలకు ఇష్టపడుతున్నారు. దీంతో మెట్రో రైలులో సైతం విపరీతమైన రద్దీ ఏర్పడుతోంది. బిజినెస్ వేళల్లో కనీసం కాలు నిలపలేని పరిస్థితి. ప్రస్తుతం ట్రైన్లలో కూర్చుని ప్రయాణాలు చేసేందుకు ఏమాత్రం అవకాశం దొరకడం లేదు. ఈ క్రమంలోనే మెట్రో కంపార్ట్‌మెంట్ల సంఖ్య పెంచాలని ప్రయాణికులు ఎప్పటి నుంచో డిమాండ్ చేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే ఎట్టకేలకు రాష్ట్ర ప్రభుత్వం స్పందించింది. మెట్రో ప్రయాణికుల రద్దీపై రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు అసెంబ్లీలో కీలక ప్రకటన చేశారు. ప్రయాణికుల సౌకర్యార్థం మెట్రో కోచ్‌ల సంఖ్యను పెంచే యోచనలో ఉన్నట్లు తెలిపారు. ప్రస్తుతం హైదరాబాద్ మెట్రో రైల్ 3 కోచ్‌లతో నడుస్తోంది. కావున రద్దీని దృష్టిలో ఉంచుకుని అదనపు కోచ్‌లను ఏర్పాటు చేయాలన్న అంశాన్ని రాష్ట్ర ప్రభుత్వం పరిశీలిస్తున్నట్లు మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. మెట్రోను 3 కోచ్‌లతో నడిపేందుకు డిజైన్ చేసినట్లు తెలిపిన మంత్రి. దాన్ని ఆరు కోచ్‌లుగా మార్చేందుకు ప్లాన్ చేస్తున్నామన్నారు. త్వరలోనే ఆరు కోచ్‌లుగా అప్‌గ్రేడ్ చేసేందుకు మెట్రో అధికారులు, ఎల్ అండ్ టీ యాజమన్యంతో సంప్రదింపులు జరుపుతున్నామన్నారు. కోచ్‌ల పెరిగితే, హైదరాబాద్ మెట్రోలో ప్రయాణికుల రద్దీ తగ్గుతుందని, కూర్చొని ప్రయాణించే వీలు కలుగుతుందని మంత్రి శ్రీధర్ బాబు స్పష్టం చేశారు.ఇక మెట్రో సెకండ్ ఫేజ్‌కు రేవంత్ సర్కార్ సిద్ధమవుతున్న సంగతి తెలిసిందే. రెండో దశలో చేపట్టబోయే పనులపై డీపీఆర్ రెడీ అయింది. శంషాబాద్ విమానాశ్రయం వరకు నిర్మించేందుకు ప్రతిపాదించిన మెట్రో మార్గం, పలు ప్రత్యేకతల సమాహారంగా ఉండబోతోంది. ఎయిర్‌పోర్ట్ కారిడార్‌లో అండర్ గ్రౌండ్ మార్గం నిర్మించేలా ప్రణాళిక రెడీ చేశారు. నాగోల్-ఎయిర్‌పోర్ట్, రాయదుర్గ్-కోకాపేట్, ఎంజీబీఎస్-చంద్రాయణగుట్ట, మియాపూర్-పటాన్‌చెరు, ఎల్బీనగర్-హయత్‌నగర్, మియాపూర్, పటాన్‌చెరు వరకు అవకాశం ఉన్న చోట డబుల్ డెక్కర్ నిర్మిస్తారు. రెండో దశలో ప్రతి కిలో మీటరుకు రూ.318 కోట్లు ఖర్చు అవుతుంది.



## కేటీఆర్‌కు హైకోర్టులో ఊరట

మొదటి పేజీ తరువాయి...

అక్టోబర్ లో చేసుకున్న అగ్రిమెంట్ పరకారమే చెల్లించారు. ఈ అగ్రిమెంట్ ప్రకారం చెల్లింపులు చేస్తే ఉల్లంఘన ఎలా అవుతుందని కేటీఆర్ తరపు లాయర్ ప్రశ్నించారు. పబ్లిక్ సర్వెంట్ నేర పూరిత దుష్ప్రవర్తన చేస్తే పీసీ యాక్ట్ పెట్టాలి.. కానీ ఫార్ములా ఈ కార్ రేసింగ్ లో క్రిమినల్ మిస్ కాండక్ట్ నేర (పూరిత దుష్ప్రవర్తన) ఎక్కడ జరగలేదు..13(1), 409 అనే సెక్షన్ లు వర్తించవన్నారు. 2024 లో ఖచ్చితంగా నిర్వహించాలనే ఈ చెల్లింపులు జరిగాయి.కాంగ్రెస్ ప్రభుత్వంకు మిగతా డబ్బులు చెల్లించేందుకు నిరాకరించిందన్నారు. ప్రాథమిక దర్యాప్తు జరపకుండా కేసు రిజిస్టర్ చేయడం చట్ట విరుద్ధమని అఫెన్స్ జరిగిందని తెలిసాక మూడునెలల లోపే కేసు రిజిస్టర్ చేయాలన్నారు. 11నెలల తర్వాత కేసు నమోదు చేశారు. లలిత కుమార్ వర్సెస్ యూపీ కేసులో సుప్రీంకోర్టు ఆర్డర్ ఈ కేసులో వర్తిస్తుందని తెలిపారు. ఈ కార్ రిసింగ్ నిర్వహించడానికి 2022 అక్టోబర్ 25నే ఒప్పందం జరిగిందని, సీజన్ 9 లో 110 కోట్ల రూపాయల లాభం వచ్చిందని తెలిపారు. సీసన్ 10 కోసం ఓ సంస్థ తప్పుకుంది.దీంతో ప్రభుత్వం ప్రమోటర్ గా ఒప్పందం కుదుర్చుకుందన్నారు. పాత ఒప్పందానికి కొనసాగింపుగా కొత్త ఒప్పందం జరిగిందని,ఎన్నికల కోడ్ ఉల్లంఘించారనడానికి ఎలాంటి అధారాలు లేవన్నారు. ఈ విషయంలో కేటీఆర్ లబ్ధి పొందేలదన్నారు. ఇది అత్యవసర పిటిషన్ విచారణ కాదన్నారు. కేటీఆర్ తరపున సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది సుందరం, ప్రభాకర్‌రావు, గండ్ర మోహన్‌రావు హైకోర్టులో వాదనలు వినిపించారు. ఈ కేసుకు అవినీతి నిరోధక చట్టం కింద పెట్టిన సెక్షన్లు వర్తించవని అన్నారు. 'ఈ కేసుకు ముఖ్యంగా 13(1) 409 సెక్షన్లు వర్తించవు. ఎన్నికల కోడ్ ఉల్లంఘించారని అనేందుకు ఆధారాలు లేవు. ప్రొసీజర్ పాటించలేదనడం సరికాదు. 14 నెలల తర్వాత ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. ప్రాథమిక విచారణ లేకుండా కేసు పెట్టారు. ఈ కేసులో ఎన్నో తప్పులు కనిపిస్తున్నాయి. సీజన్ 10 నిర్వహణకు స్పాన్సర్ వెనక్కు తగ్గారు. రేస్ నిర్వహణలో ఇబ్బందుల నివారణకే ప్రభుత్వం రంగంలోకి దిగింది. ఇబ్బందులు రాకూడదనే హెచ్ఎండీఏ చెల్లింపులు చేసింది.' అని పేర్కొన్నారు. 'సీజన్ 9 వల్ల దాదాపు రూ.700 కోట్లు లాభం వచ్చింది. ఆర్థికశాఖ అనుమతి లేదని ఏసీబీ అధికారులు పేర్కొంటున్నారు. కార్ రేసింగ్ ఒప్పందాన్ని కొత్త ప్రభుత్వం ఉల్లంఘించింది. కొత్త ప్రభుత్వం డబ్బు చెల్లించకపోవడంతో ఒప్పందం రద్దైంది. ఎఫ్ఐఆర్ నమోదులో ఆలస్యానికి కారణాలు చెప్పలేదు. సుప్రీం తీర్పుల ప్రకారం ఎఫ్ఐఆర్ నమోదులో ఆలస్యం తగదు. ఎఫ్ఐఆర్ నమోదుకు ముందు ప్రాథమిక విచారణ అవసరమని సుప్రీంకోర్టు తీర్పులు ఉన్నాయి. వాటిని ఏసీబీ అధికారులు పట్టించుకోలేదు. ప్రజా ప్రతినిధిపై కేసుకు ముందు ప్రాథమిక విచారణ చేయాలి. ఈ నెల 18న ఫిర్యాదు అందగానే, 19న ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. కేటీఆర్ స్పెక్యులేషన్ చేసినట్లు ఎక్కడా పేర్కొనలేదు. అవినీతి ఎక్కడ జరిగిందో చెప్పలేదు. కానీ, అవినీతి నిరోధక చట్టం కింద కేసు పెట్టారు.' అని కేటీఆర్ తరపు లాయర్ సుందరం వాదించారు. అటు, ఈ వ్యవహారంపై ప్రభుత్వం తరపున ఏజీ వాదనలు వినిపించారు. ఎఫ్ఐఆర్ నమోదు ప్రాథమిక అంశం మాత్రమేనని అందులో పేర్కొన్న అంశాలే అంతిమం కాదని అన్నారు. 'ఏసీబీ అధికారులు దర్యాప్తులో తేలే విషయాల ఆధారంగా సెక్షన్లు చేరుస్తారు. రెండు నెలల క్రితమే కేసు నమోదుకు నిర్ణయించారు. దీనిపై గవర్నర్ నిర్ణయానికి పంపారు. ఆయన ఆమోదించాకే కేసు నమోదు చేశారు. ఫార్ములా సంస్థకు విదేశీ కరెన్సీలో డబ్బు చెల్లించారు. దీంతో హెచ్ఎండీఏపై అధిక భారం పడిరది. విదేశీ కరెన్సీలో చెల్లింపు కోసం ఆర్బీఐ అనుమతి తీసుకోలేదు. ఆర్థిక శాఖ అనుమతి కూడా తీసుకోలేదు. అని ఏజీ పేర్కొన్నారు. ఈ క్రమంలో గవర్నర్ అనుమతి కాపీని కోర్టు అడగడంతో ఏజీ అందజేశారు. కాగా, చెల్లింపుల్లో కేటీఆర్ పాత్ర ఏంటని ఈ సందర్భంగా హైకోర్టు ప్రశ్నించింది. ఎఫ్ఐఆర్ నమోదు దర్యాప్తు కోసమేనని, కేటీఆర్ పాత్ర ఏంటో దర్యాప్తులో తేలుతుందని ఏజీ తెలిపారు. ఈ వ్యవహారంలో రూ.56 కోట్లకు పైగా చెల్లింపుల్లో నిబంధన ఉల్లంఘన జరిగిందని ఏజీ కోర్టు దృష్టికి తెచ్చారు.

# శ్రీకాళహస్తిలో టిడిపి సభ్యత్వ నమోదు

### లక్ష రూపాయలు చెల్లించి శాశ్వత సభ్యత్వం తీసుకున్న మధుబాబు



**శ్రీకాళహస్తి, డిసెంబర్ 20 (నిఘా న్యూస్):** శ్రీకాళహస్తి పట్టణం 22వ వార్డు నందు టిడిపి నేత లక్కమనేని మధుబాబు ఆధ్వర్యంలో పండుగ వాతావరణంలో టిడిపి సభ్యత్వ నమోదు భారీ సంఖ్యలో హాజరైన టిడిపి అభిమానులు, మహిళలు, యువత,సభ్యత్వ నమోదు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన స్థానిక శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి. లక్ష రూపాయలు చెల్లించి శాశ్వత సభ్యత్వం స్వీకరించి ఆదర్శంగా నిలిచిన టిడిపి నేత లక్కమనేని మధుబాబు. కార్యక్రమంలో తెలుగుదేశం పట్టణ అధ్యక్షులు విజయకుమార్ చెంచయ్య నాయుడు వజ్రాల కిషోర్ దుర్గాప్రసాద్ బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

# పెద్దపోర్ల గ్రామంలో అయ్యప్ప మహాపడి పూజ



**నారాయణపేట, డిసెంబర్ 20 (నిఘా న్యూస్):** నారాయణపేట జిల్లా ఊట్కూరు మండలంలోని పెద్దపోర్ల గ్రామంలో శుక్రవారం అయ్యప్ప మహా పూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. గురు స్వాములు ఎం. భగవంతు రఘువీర్ నరసింహులు తదితరుల ఆధ్వర్యంలో స్వామివారికి అభిషేకాలు అర్చనలు నిర్వహించారు. పెద్ద పోర్ల లోని బీరప్ప దేవాలయం నుంచి పూర్ణ పుష్కల కలశ ఊరేగింపులు నిర్వహించారు. భక్తులు హారతులతో స్వాగతం పలికారు.

# రహదారి పనులకు భూమి పూజ

### తుక్కుగూడ మున్సిపల్ చైర్మన్ హేమలత



**తుక్కుగూడ, డిసెంబర్ 20 (నిఘా న్యూస్):** మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు తుక్కుగూడ మున్సిపాలిటీ చైర్మన్ బరిగల హేమలత గౌడ్ అన్నారు. తుక్కుగూడ మున్సిపాలిటీ 1వ వార్డు దేవేందర్ నగర్ కాలనీలో సిసి రోడ్లు అభివృద్ధి పనులను కొబ్బరికాయలు కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ హేమలత గౌడ్ మాట్లాడుతూ గతంలో 20 లక్షల రూపాయలతో 12 రోడ్లకు సంబంధించిన పెండింగ్ రోడ్లను పూర్తి చేశామన్నారు. తుక్కుగూడ మున్సిపాలిటీ ప్రతి ఒక్క వార్డులో అభివృద్ధి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో 1వ వార్డు కౌన్సిలర్ బోధ యాదగిరి రెడ్డి, కౌన్సిలర్ ఎరుకల శివకుమార్ గౌడ్ కాలనీ పెద్దలు, యువకులు, పాల్గొన్నారు.

# సత్యనారాయణ స్వామి దేవాలయ కమిటీ ప్రమాణ స్వీకారం



**రామంతాపూర్, డిసెంబర్ 20 (నిఘా న్యూస్):** రామంతాపూర్ ఇందిరానగర్ లోని శ్రీ రమ సహిత సత్యనారాయణ స్వామి దేవాలయ నూతన కమిటీ ప్రమాణ స్వీకారం శుక్రవారం జరిగింది. ఉప్పల్ కాంగ్రెస్ ఇంచార్జ్ పరమేశ్వర్ రెడ్డి దేవాలయ కమిటీకి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆలయ ఛైర్మన్ కోట్ల నర్సింహా రెడ్డి, సభ్యులుగా పూస సత్తయ్య అన్నమనేని జగదీష్ కుమార్, గూడామణి విజయ్ భాస్కర్ గంగపుత్ర, ముత్యాల బాబు, బుల్లెట్ అశోక్, కనెబోయిన అంబిక ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో ఈఓ విజయ భారతి సీనియర్ కాంగ్రెస్ నాయకులు కంది ఆగి రెడ్డి, బొపన్నపల్లి సుధాకర్ రెడ్డి, బి మోహన్, చెన్ రెడ్డి రఘుపతి రెడ్డి, డివిజన్ అధ్యక్షులు రఫీక్, గణేష్ నాయక్, సుర్వి మురళి గౌడ్, తవీడబోయిన గిరిబాబు, కాపర్తి మోహన్ కృష్ణ, శ్రీధర్ వినోద్ గౌడ్, గరిక సుధాకర్, నామ్ రాజీ రెడ్డి, సందీప్, జిల్లు సచిన్ భాస్కర్ సంధ్య రాణి మెంగాశోభ, గాయత్రి, వినీత్, చింటూ, అశోక్, ఏర్వ అశోక్, ముత్యాల జంగయ్య, ముత్యాల నర్సింహ పాల్గొన్నారు.

# డిప్యూటీ స్పీకర్ ను కలిసిన డా.పిట్ట వరప్రసాద్



**గోకవరం, డిసెంబర్ 20 (నిఘా న్యూస్):** ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణం రాజును రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా(అంబేద్కర్) రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పి ట్టా వరప్రసాద్ కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో దళితులపై జరుగుతున్న దాడుల గురించి స్పీకర్ రఘురామకృష్ణ కు వివరించారు.

# భూ సమస్యలను వేగవంతంగా పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి



**గోకవరం, డిసెంబర్ 20 (నిఘా న్యూస్):** పేదలు ఎదుర్కొంటున్న భూ సమస్యలపై అందే ఫిర్యాదుల పై ప్రత్యేక దృష్టి సారించి, గైడ్లైన్స్ కి లోబడి త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి ఆదేశించారు. శుక్రవారం గోకవరం మండలం కొత్తపల్లి గ్రామంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సుకు కలెక్టర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలనుంచి వచ్చిన వినతులను కలెక్టర్ ప్రశాంతి పరిశీలించారు. ముఖాముఖి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కలెక్టర్ పి. ప్రశాంతి మాట్లాడుతూ భూ సమస్యలను పరిష్కరించేందుకే ప్రభుత్వం రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తోందని చెప్పారు. ల్యాండ్ సీలింగ్ కేసు లకి చెందిన అర్జీలు పరిష్కారం విధానంలోనే తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గ్రామ రెవెన్యూ సదస్సు లని సమర్థవంతంగా చేపట్టి ప్రజల సమస్యలకి పరిష్కారం అయ్యే విధంగా రెవిన్యూ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో డిసెంబరు 12 నుంచి జనవరి 8 వరకూ గ్రామ రెవెన్యూ సదస్సు లని నిర్వహించేందుకు క్షేత్ర స్థాయిలోమండల స్థాయి అధికారులు స్థానిక ప్రజా ప్రతినిధులు సూచనలను అనుసరించి రూట్ మ్యాప్ సిద్ధం చేసినట్లు తెలిపారు. ఆయా గ్రామ రెవెన్యూ సదస్సు నిర్వహించే సమయంలో సమయ పాలనతో పాటు రెవిన్యూ, సర్వే అధికారులు, సిబ్బంది ప్రజలకి అందుబాటులో ఉండాలన్నారు. ఆయా గ్రామాలకు చెందిన భూ సంబంధ రికార్డులను అందుబాటులో ఉంచి, అర్జీ దారులకు సంతృప్తి చెందేలా వివరాలు తెలియ చెయ్యాల్సి ఉంటుందన్నారు. జిల్లాలో గురువారం వరకూ 101గ్రామాల్లో రెవిన్యూ సదస్సులు నిర్వహించడం జరిగిందన్నారు. ప్రజల నుంచి అర్జీలు స్వీకరించి వాటిలో ఆమోదయోగ్యం అయిన వాటిని పరిష్కరిస్తున్నట్లు తెలిపారు. అర్జీలు పరిష్కార విధానంలో ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలను ఖచ్చితంగా పాటించాలని ఆదేశించారు. గోకవరం తహశీల్దారు ఎంవి సాయి ప్రసాద్ వ వివరాలు తెలియ చేస్తూ, మండల పరిధిలో శుక్రవారం మధ్యాహ్నం 2 గంటల వరకు 20 మంది అర్జీలు ఇవ్వడం జరిగిందని, ఇప్పటి వరకు మొత్తం మండల పరిధిలో అర్జీలను స్వీకరించినట్లు పేర్కొన్నారు. ఈ సదస్సులో కె ఆర్ సీసీ ఎఎస్ డి సి ఎస్. భాస్కర్ రెడ్డి, తాహసిల్దార్ ఎంవి సాయి ప్రసాద్, ఏ డీ ఏ మల్లిఖార్జున రావు, డిప్యుటీ తాహసిల్దార్, మండల సర్వేయర్, ఇతర మండల అధికారులు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# అమిత్ షా అంబేద్కర్ పై చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలి

### చిలుకానగర్ మాల సంక్షేమ సంఘం



**చిలుకానగర్, డిసెంబర్ 20 (నిఘా న్యూస్):** పార్లమెంట్ లో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ పైన కేంద్ర హెూం మినిస్టర్ అమిత్ షా చేసిన అనుచిత వాక్యలకు నిరసనగా శుక్రవారం చిలుకానగర్ మాల సంక్షేమ సంఘం అధ్యక్షులు దళిత రత్న అవార్డు గ్రహీత అల్లి బిల్లి మహేందర్ ఆధ్వర్యంలో డాక్టర్ బాబా సాహెబ్ అంబెద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నిరసన వ్యక్తం చేయడం జరిగింది. అమిత్ షా కు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. భే షరతుగా క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా అల్లిబిల్లి మహేందర్ మాట్లాడుతూ అంబేద్కర్ వివిధ దేశాలు తిరిగి మంచి రాజ్యాంగాన్ని రచించి మనకు ఇవ్వడం జరిగింది. అలాగే బి,ఆర్ అంబేద్కర్ ఒక కులానికి ఒక మతానికి సంబంధించిన వ్యక్తి కాదని ఆయన అందరి వాడని వారిని అవమానిస్తే మొత్తం సమాజాన్ని అవమానించినట్టు అవుతుందని పేర్కొన్నారు. అమిత్ షా వారి మాటలను వెనక్కి తీసుకోవాలని లేని పక్షంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి బెజ్జం రవికుమార్, సంఘం ప్రతినిధులు కొంద్ర రాములు, పడిగం రామ్ నరసయ్య, దేవుళ్ళ పురుషోత్తం, పొడిశెట్టి కృష్ణ, రామ్ చందర్,మామిడి పోచయ్య,పవన్ కుమార్, కొంద నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ను అవమానిస్తే అగ్గితో పెట్టుకున్నట్లే..!

### డిబిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు చుంచు రాజేందర్



**హనుమకొండ డిసెంబర్ 20 (నిఘా న్యూస్):** పార్లమెంటు సాక్షిగా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను అవమానించిన కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా పై రాజ ద్రోహం కేసుతో పాటు ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసును నమోదు చేసి వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని దళిత బహుజన ఫ్రంట్ (డిబిఎఫ్)రాష్ట్ర ఉపాధ్యక్షుడు చుంచు రాజేందర్, జిల్లా అధ్యక్షుడు మాదాసి సురేష్ డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం ఆత్మకూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ (సిఐ) సంతోష్ కుమార్ కు డిబిఎఫ్ ఆధ్వర్యంలో వినతి పత్రం సమర్పించారు. అంతకుముందు గూడెప్పాడు గ్రామంలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి క్షీరాభిషేకం చేసి నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మనువాధి అమిత్ షా కు, కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ అంబేద్కర్ ను అవమానిస్తే అగ్గితో పెట్టుకున్నట్లేనని, ఆయనను అవమానిస్తే సహించేది లేదని ఉద్ఘాటించారు. వెంటనే అమిత్ షా దేశ ప్రజలకు బహిరంగ క్షమాపణ చెప్పాలని ఆయనను కేంద్ర మంత్రివర్గం నుండి తొలగించాలని లేనిపక్షంలో డిబిఎఫ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున దేశవ్యాప్తంగా ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డిబీఎఫ్ జిల్లా కార్యదర్శి చుంచు నరేష్, నాయకులు బాగాజి రజనీకాంత్ మాదాసి సుధాకర్ మేకల బిక్షపతి మోరే ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

### క్రీడలతో నాయకత్వ లక్షణాలు..

# ఈవ్ టీజింగ్, డ్రగ్స్ అనర్థాలపై కళాశాల విద్యార్థులకు అవగాహన




**నారాయణపేట, డిసెంబర్ 20 (నిఘా న్యూస్):** నారాయణపేట జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు ఈవ్ టీజింగ్, ర్యాగింగ్, డ్రగ్స్, గంజాయి, ట్రాఫిక్ చట్టాలు, సెల్ ఫోన్ వినియోగం వల్ల ఏర్పడే అనర్థాలు, పోటీ పరీక్షల గురించి, లీడర్షిప్ లక్షణాలు, సైబర్ నేరాలు, బాల్య వివాహాలు తదితర విషయాలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా షి టీమ్ పోలీసులు బాలరాజు, చెన్నయ్య లు మాట్లాడుతూ విద్యార్థులు వ్యక్తిత్వం విజయవంతమైన భవిష్యత్తు కోసం బాగా చదువుకొని ఉన్నత ఉద్యోగాలు సాధించాలని అన్నారు. కాలేజీల్లో ఈవ్ టీజింగ్, ర్యాగింగ్ వల్ల విద్యార్థులు భయంతో సూసైడ్ చేసుకునే అవకాశాలుంటాయి కాబట్టి అలాంటి వాటికి దూరంగా వాటి వల్ల చాలా మంది విద్యార్థులు చదువులు మధ్యలో ఆపేయడం జరుగుతుంది. ఎవరైనా ర్యాగింగ్ కు పాల్పడితే పేట షీ టీం సెల్ నంబర్ 8712670398 పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. అలాగే విద్యార్థులు మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని గంజాయి, డ్రగ్స్ కి బానిసలై తమ లక్ష్యాలను నెరవేర్చుకోక ఇతర చెడు వ్యసనాలకు అలవాటు పడటం జరుగుతుంది. కావున అలాంటి వాటికి దూరంగా ఉండి చదువుపై శ్రద్ధ కనబరిచి తమ నైపుణ్యానాలను పెంపొందించుకొని ఉన్నతంగా ఎదగాలని తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. విద్యార్థులు శారీరకంగా, మానసికంగా దృఢంగా ఉండాలంటే ప్రతిరోజు గేమ్స్ ఆడాలని ఏదో ఒక గేమ్ పై మక్కువ చూపాలని, క్రీడలు ఆడడం వల్ల లీడర్షిప్ లక్షణాలు పెంపొందుతాయని తెలిపారు.

# అమిత్ షాను బర్తరఫ్ చేయాలి: కిచ్చెన్న



**తుక్కుగూడ, డిసెంబర్ 20 (నిఘా న్యూస్):** భారత రాజ్యాంగం ద్వారా అణగారిన వర్గాలకు ఎంతో మేలు చేసిన డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ని కీర్తించడం, బీజేపీకి కంటగింపుగా మారిందని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు. టీ.పీసీసీ ఇచ్చిన పిలుపు మేరకు తుక్కుగూడ మున్సిపాలిటీ చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహం వద్ద శాంతియుత నిరసన చేపట్టారు. కాంగ్రెస్ శ్రేణులు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కేఎల్ఆర్ హాజరయ్యారు. కాంగ్రెస్, దళిత, బహుజన నాయకులతో కలిసి బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. దళిత, బహుజన సంఘాలు, అంబేద్కర్ అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని బీజేపీ, అమిత్ షాకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా కేఎల్ఆర్ మాట్లాడుతూ అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హెూం మంత్రి అమిత్ షాను మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. బడుగు బలహీన వర్గాలకు స్వాతంత్ర్య ఫలాలు అందేలా రాజ్యాంగం రూపొందించిన మహనీయుడిని అవమానించటం అమిత్ షా అహంకారానికి నిదర్శనం అన్న కేఎల్ఆర్. ఈ కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గం సీనియర్ నాయకుడు దీప భాస్కర్ రెడ్డి,కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ కాలనీకి వచ్చే 115 బస్సును పునరుద్ధరించాలి

### కార్పొరేటర్ బండారు శ్రీవాణి




**రామంతపూర్, డిసెంబర్ 20 (నిఘా న్యూస్):** రామంతపూర్ ఆర్టీసీ కాలనీకి వచ్చే115 నెంబర్ బస్సును పునరుద్ధరించాలని కోరుతూ శుక్రవారం రామంతపూర్ కార్పొరేటర్ బండారు శ్రీవాణి ఉప్పల్ ఆర్టీసీ డిపో మేనేజర్ శ్రీనివాస్ ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ రామంతపూర్ ఆర్టీసీ కాలనీకి వచ్చే 115 బస్సును నిలిపివేయడం వల్ల స్థానిక కాలనీవాసులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. అనివార్య కారణాల వల్ల బస్సును నిలిపివేసిన ఆర్టీసీ వారు తిరిగి నడపక పోవడం వల్ల లేకపోవడం వల్ల ఆ స్కూలు కాలేజీలకు వెళ్లే విద్యార్థులు, ఉద్యోగస్తులు, కాలనీవాసులు అసౌకర్యానికి లోనవుతున్నారని పేర్కొన్నారు.వీలైనంత త్వరగా రామంతపూర్ ఆర్టీసీ కాలనీకి వచ్చే 115 బస్సును పునరుద్ధరించాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

# బాక్స్ డ్రైన్ పనులను త్వరత గతిన పూర్తి చేయాలి



**చిలుకానగర్, డిసెంబర్ 20 (నిఘా న్యూస్):** చిల్కానగర్ డివిజన్ లోని బ్యాంక్ కాలనీలో సుమారు కోటి 20 లక్షల రూపాయల వ్యయంతో నిర్మిస్తున్న స్ట్రోమ్ వాటర్ బాక్స్ డ్రైన్ పనులను జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగం అధికారులతో కలిసి కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్ బన్నాల గీత శుక్రవారం పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మాట్లాడుతూ స్టమ్ వాటర్ డ్రైన్ పనులను జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగం డీఈ వినీల్ గౌడ్, ఏఈ వినీత్ రావు కాంట్రాక్టర్ తో త్వరత గతిన పనులు పూర్తి చేసే విధంగా అన్ని చర్యలు చేపట్టాలని ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా పనులు త్వరగా పూర్తి చేయాలని ఆదేశించడం జరిగింది. కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, సీనియర్ నాయకులు ఏదుళ్ళ కొండల్ రెడ్డి, కోకొండ జగన్ ,శ్యామ్ , రవీందర్ గౌడ్, షఫీ హనీఫ్ గౌస్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రధాన రహదారిపై పూల కుండీల ఏర్పాటు

### పూల కుండీల ఏర్పాటును పరిశీలించిన కార్పొరేటర్ చేతన



**హబ్సిగూడ, డిసెంబర్ 20 (నిఘా న్యూస్):** రామంతపూర్ ప్రధాన రహదారిని సుందరీకరించాలని జోనల్ కమిషనర్ కు గతంలో హబ్సిగూడ కార్పొరేటర్ కక్కిరేణి చేతన వినతి పత్రం అందజేశారు. అందులో భాగంగా శుక్రవారం కార్పొరేటర్ కృషి ఫలితంగా రామంతపూర్ ప్రధాన రహదారి రోడ్డు మధ్యలో ఉన్న భాగాన్ని సుందరీకరించి అధికారులు పూల కుండీలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ పూల మొక్కల కుండీలను పరిశీలించారు. పూల మొక్కలకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు తెలిపారు. మొక్కలను అనునిత్యం సంరక్షించుకోవాల్సిన బాధ్యత సంబంధిత అధికారులు సిబ్బందిపై ఉందని సూచించారు. ఈ కార్యక్రమంలో అధికారులు యుబిడి సర్కిల్ మేనేజర్ నరసింహారావు ,బిజెపి సీనియర్ నాయకులు సంజయ్ పటేల్, న్యాలకొండ సుమన్ రావు, ప్రధాన కార్యదర్శి చెల్లోజు ఎల్లాచారి, పారుపల్లి హనుమంతరావు,పీసరి శంకర్, యుబిడి టెక్నికల్ సూపర్ వైజర్ నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.

# భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం

### తహసీల్దార్ షేక్ అష్రఫున్నీసా బేగం



**బెల్లంకొండ, డిసెంబర్ 20 (నిఘా న్యూస్):** రైతులు రైతు సదస్సుల కార్యక్రమాల్లో పాల్గొని తమ భూ సమస్యలను పరిష్కరించుకోవాలని తహసిల్దార్ షేక్ అష్రీమున్నిసా బేగం తెలిపారు.శుక్రవారం మండలంలోని వెంకటాయ పాలెం గ్రామంలో రెవిన్యూ సదస్సును నిర్వహించారు. తహసీల్దార్ మాట్లాడుతూ గ్రామంలో ఐదు మంది అర్జీలు సమర్పించారని వాటిని పరిశీలించి పరిష్కారం చూపుతామన్నారు. తెలుగుదేశం గ్రామ పార్టీ అధ్యక్షులు మరియు మాజీ సర్పంచ్ మేళం రామ్మూర్తి మాట్లాడుతూ భూ సమస్యలు పెరిగి రైతులు అవస్థలు పడుతున్నారని వాటిని పరిష్కరించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని మండల తెదేపా సీనియర్ నాయకులు మేళం శ్రీరామ్ మూర్తి అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూ సమస్యల శాశ్వత పరిష్కారమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని చెప్పారు రైతుల నుంచి దరఖాస్తులు స్వీకరించటం జరుగుతుందన్నారు. అనంతరం రీ సర్వే భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో రెవిన్యూ అధికారులు సిబ్బంది జనసేన నాయకులు మండల కార్యదర్శి నూకల ఆంజనేయులు రైతులు పాల్గొన్నారు.

# శివయ్య, నంది, భక్త కన్నప్ప సర్కిల్స్ కు.. ఐమాక్స్ లైటింగ్ ఏర్పాటు చేయండి

### శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం మాజీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు



**శ్రీకాళహస్తి, డిసెంబర్ 20 (నిఘా న్యూస్):** దక్షిణ కైలాస క్షేత్రానికి ఆధ్యాత్మిక శోభ చేకూరేలా పట్టణంలోని ప్రధాన కూడలి ప్రాంతాల్లో ఆధ్యాత్మిక ఆకర్షణీయమైన సర్కిల్స్ ను ఏర్పాటు చేశారు. శ్రీకాళహస్తికి ముఖద్వారమైన నెల్లూరు వైపు నుంచి పట్టణం లోకి వచ్చే మార్గం కాసా గార్డెన్ సమీపంలో దేవస్థానం ఆర్చి ముందు ప్రధాన కూడలి లో నంది సర్కిల్ ఏర్పాటు చేశారు. చెన్నై వైపు నుంచి వచ్చే రహదారిలో ప్రధాని కూడలి లో ఎంజీఎం హాస్పిటల్ సమీపంలో భక్తకన్నప్ప సర్కిల్ ఏర్పాటు చేశారు. తిరుపతి వైపు నుంచి వచ్చే ప్రధాన కూడాల్లో ఏపీ సీడ్స్ వద్ద శివయ్య సర్కిల్ ఏర్పాటు చేశారు. గత ప్రభుత్వ హయాంలో నాటి శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం మాజీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు గట్టి సంకల్పంతో దక్షిణ కైలాస క్షేత్రానికి ఆధ్యాత్మిక శోభ తీసుకురావడానికి ప్రధాన కూడలిలో సర్కిల్స్ ను ఏర్పాటు చేయించారు. ఆయా కూడలిలో అత్యంత ఆకర్షణీయంగా దేవతామూర్తులను ఏర్పాటు చేసి, వాటికి మరింత శోభ వచ్చే విధంగా ఐమాక్స్ లైట్లు ఏర్పాటు చేసేందుకు ఎనిమిది లక్షల రూపాయలు తో దేవస్థానం నుంచి అనుమతులు మంజూరు చేయించి,పనులకు శ్రీకారం చుట్టించారు. అయితే ఎన్నికల కోడ్ రావడంతో గత ఆరు నెలలుగా పనుల ఆగిపోవడంతో ఐ మ్యాక్స్ లైట్లు ఏర్పాటు పనులు కేవలం బేస్మెంట్ పనులతోనే నిలిచిపోయాయి. ఆయా సర్కిల్స్ లో ఐ మ్యాక్స్ లైట్లు ఏర్పాటు చేస్తే ప్రత్యేకమైన ఆకర్షణ తో ఆధ్యాత్మిక శోభతో విరాజిల్లుతాయి. పట్టణంలోకి వచ్చే భక్తులకు శ్రీకాళహస్తి కి వచ్చే మన్న భావంతో ఆధ్యాత్మిక ఆనందానికి లోనవుతారు. అయితే ప్రభుత్వం మారడంతో ప్రస్తుతం దేవస్థానం అధికారులు ఆయా సర్కిల్స్ ఏర్పాటు చేయవలసిన ఐమాక్స్ లైట్లు గురించి పట్టించుకోవడం లేదు. మరో రెండు నెలల్లో మహాశివరాత్రి వార్షిక బ్రహ్మోత్సవాలు ప్రారంభం కానున్న నేపథ్యంలో బ్రహ్మోత్సవాల ఏర్పాట్లు ను దేవస్థానం చేపట్టింది. ఉత్సవాల్లో పనుల్లో భాగంగానే సర్కిల్స్ లో ఐమాక్స్లైట్లను ఏర్పాటు చేసే పనులను చేపట్టి పూర్తిచేస్తే శివరాత్రికి ముఖ్య కూడలిలో విద్యుత్ దీప కాంతులతో ఆకర్షణీయంగా తయారవుతాయి. ఆ దిశగా శ్రీకాళహస్తి దేవస్థానం ఈవో బాపిరెడ్డి, ఇంజనీరింగ్ ఈఈ మురళీధర్ రెడ్డి లు చొరవ చూపాలని శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం మాజీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు కోరారు. మహాశివరాత్రికి పట్టణాన్ని సర్వాంగ సుందరంగా తయారు చేయాలనుకుంటున్నా అధికారులు అందులో భాగంగానే గత ప్రభుత్వం ఏర్పాటు చేసిన సర్కిల్స్లో ఐమాక్స్ లైట్లు అమర్చే పనులు పూర్తి చేసి ప్రత్యేక శోభ తీసుకురావాలని కోరారు.

## మేడ్చల్ మున్సిపల్ కౌన్సిల్ సమావేశం



**మేడ్చల్, డిసెంబర్ 20 (నిఘా న్యూస్):** మేడ్చల్ పురపాలక సంఘ కార్యాలయంలో చైర్ పర్సన్ మర్రి దీపిక రెడ్డి అధ్యక్షతన సాధారణ సర్వ సభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వాటర్ సప్లై, ఎలెక్ట్రిసిటీ, రోడ్డు మరమత్తులు, డ్రైనేజ్ మరమత్తులు వంటి అంశాలతో పాటు, వివిధ అభివృద్ధి పనులకు గాను కౌన్సిల్ సభ్యులు ఏకగ్రీవంగా తీర్మానం చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మెన్ చీర్ల రమేష్, మున్సిపల్ కమిషనర్ బి. నాగిరెడ్డి, కౌన్సిలర్లు, కో ఆప్షన్ మెంబర్లు, మున్సిపల్ అధికారులు,ఇతర శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## వీరబద్రియ సంఘం జిల్లా కార్యవర్గం ఎన్నిక



**నారాయణపేట, డిసెంబర్ 20 (నిఘా న్యూస్):** నారాయణపేట పట్టణంలోని సంఘం కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో వీరబద్రియ సంఘం నూతన జిల్లా కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు సంఘం రాష్ట్ర నాయకులు భీమేశ్ తెలిపారు. అధ్యక్షుడిగా భీమేష్, ఉపాధ్యక్షుడు శివరాజు, ప్రధాన కార్యదర్శి గోపి, కోశాధికారి బాలరాజు సహాయ కార్యదర్శి చంద్రశేఖర్, రాజును ఎన్నుకున్నామని చెప్పారు. నూతన కమిటీ సభ్యులను శాలువాతో సన్మానించారు. వీరబద్రీయుల అభివృద్ధికి కమిటీ సభ్యులు కృషి చేయాలని భీమేశ్ అన్నారు.

## గోల్నాకలో రోడ్డు పనులకు భూమి పూజ



**అంబర్ పేట, డిసెంబర్ 20 (నిఘా న్యూస్):** గోల్నాక డివిజన్ అంజుమెన్ బాడా మాము పాన్ షాప్ లైన్ లో 10 లక్షల రూపాయల వ్యయంతో చేపడుతున్న నూతన సీసీ రోడ్ పనులను అంబర్ పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్,కార్పొరేటర్ దూసరి లావణ్య గౌడ్ తో కలిసి ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే, కార్పొరేటర్ స్థానిక బస్తీలో పాదయాత్ర నిర్వహించి ప్రజా సమస్యలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో బస్తి కమిటీ సభ్యులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అక్రమ అరెస్టులకు ఏఐవైఎఫ్ ఖండన



**వలిగొండ, డిసెంబర్ 20 (నిఘా న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం ఎలాంటి పిలుపులు లేకున్నా తెల్లవారు జామున ఏఐవైఎఫ్ నేతలను అరెస్టు చేశారు. ఈ సందర్భంగా వలిగొండ మండల కేంద్రంలోని ఏఐవైఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి సుద్దాల సాయికుమార్మాట్లాడుతూ ప్రభుత్వంతో స్నేహపూర్వకంగా ఉన్నా కూడా వామపక్ష ప్రజా సంఘాల నాయకులను అరెస్టు చేయడం ఏమిటంటే ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వాల మాదిరిగానే, కాంగ్రెస్ ప్రభుత్వం అదే మాదిరిగా అక్రమ అరెస్టు చేయటం ఏమిటని ప్రశ్నించారు. ప్రశ్నించే గొంతులను అణిచివేసే ధోరణిని అవలంబించడం మానుకోవాలని ప్రజా పాలనపై దృష్టి సారించి ప్రజా సమస్యలు తీర్చాలని అన్నారు అదేవిధంగా ప్రభుత్వ విద్యా సంస్థలు, ఆదర్శ పాఠశాలలలో అనేక మౌలిక వసతులు లేక విద్యార్థులు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. విద్యార్థులపై ప్రిన్సిపాల్ మానసిక ఒత్తుడులకు గురి చేస్తున్నారని అన్నారు. వెంటనే విద్యాశాఖ అధికారులు అన్ని విద్యాసంస్థలలో పర్యవేక్షించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.

## పాఠశాలను తనిఖీ చేసిన కూన శ్రీశైలం



**కుత్బుల్లాపూర్, డిసెంబర్ 20 (నిఘా న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని కొంపల్లి మున్సిపాలిటీ పరిధిలో కొంపల్లి జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాల ప్రక్కన ప్రజల తాగు నీటి కోసం 2017 లో నిర్మించిన వాటర్ ట్యాంకులను ఎలాంటి సమాచారం అందించకుండా కాంట్రాక్టర్ కూలగొట్టిన తీరును తీవ్రంగా ఖండించిన మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్. అనంతరం కొంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసి విద్యార్థులకు మరుగుదొడ్లు శుభ్రంగా ఉండేలా చూసుకోవాలని హెడ్మాస్టర్ కు సూచించారు. ఈ కార్యక్రమంలో కొంపల్లి మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షుడు బైరి ప్రశాంత్ గౌడ్, కొంపెల్లి గ్రామ మాజీ సర్పంచ్ జిమ్మీ దేవేందర్, మాజీ ఉప సర్పంచ్ గోపాల్ రెడ్డి ఆదిరెడ్డి మోహన్ రెడ్డి, మాజీ వార్డ్ మెంబర్ కావాలి గోపాల్, పూర్ణచంద్రరావు, అశోక్ రెడ్డి, దశరథ్, ఆంజనేయులు ముదిరాజ్, శ్రీనివాస్ గౌడ్, ఖదీర్, నవీన్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# బీసీ సంక్షేమ సంఘం మండల కమిటీల ఎన్నిక



**రాజన్న సిరిసిల్ల, డిసెంబర్ 20 (నిఘా న్యూస్):** జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య ఆదేశాల మేరకు, రాజన్న సిరిసిల్ల జిల్లా కమిటీ,అధ్యక్షులు మ్యేకల పరశురాం గారి ఆధ్వర్యంలో వేములవాడ టౌన్ ప్రెసిడెంట్ ముత్యం రాము గౌడ్, కోనరావుపేట మండల అధ్యక్షునిగా కిసరి శ్రీనివాస్, జిల్లా విద్యార్థి విభాగం ఉపాధ్యక్షుడు జాగిరి కిరణ్, జిల్లా అధ్యక్షులు పరశురాం నియామక పత్రాలు అందజేశారు. ఇట్టి కార్యక్రమంలో అధ్యక్షులు మాట్లాడుతూ బీసీ సంక్షేమానికి కట్టుబడి ఉండాలని బీసీలు రాజకీయంగా ఆర్థికంగా ఎదుగుదల తోడ్పాటుకు కృషి చేయాలని ఆదేశించారు. ఇటీవలే నూతనంగా రాజ్యసభ సభ్యులుగా ప్రమాణం స్వీకారం చేసిన జాతీయ అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్యకి శుభాకాంక్షలు తెలిపారు. రాజ్యసభలో బీసీల బిల్లు కోసం తన వాణిని వినిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి కోరుట్ల రమేష్, జిల్లా కార్యదర్శి, ఎడ్ల నరేందర్ సిలువేని మల్లేశం, జిల్లా విద్యార్థి విభాగం అధ్యక్షులు కాసర్ల అరుణ్, వేములవాడ అర్బన్ మండల అధ్యక్షుడు, తీగల శ్రీనివాస్ గౌడ్, వేములవాడ రూరల్ మండలాధ్యక్షుడు దానే తిరుపతి, తదితర బీసీ నాయకులు పాల్గొన్నారు.



క్రిస్మస్ వేడుకల సందర్భంగా సందర్భంగా మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో శుక్రవారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకలలో కలెక్టరేట్ అకౌంట్స్ ఆఫీసర్ రామ్మోహన్ పాల్గొని శాంటాక్లాస్ వేషధారణలో ఉన్న చిన్నారులతో కలిసి క్రిస్మస్ కేక్ కట్ చేసారు. బైబిల్ లోని క్రీస్తు పుట్టుక గురించి ప్రవచనాలు చేశారు.

*-మేడ్చల్ కలెక్టరేట్, డిసెంబర్ 20 (నిఘా న్యూస్):*

# అయ్యప్ప దేవాలయంలో అన్న ప్రసాద వితరణ



**చౌటుప్పల్, డిసెంబర్ 20 (నిఘా న్యూస్):** శుక్రవారం అయ్యప్ప దేవాలయంలో అన్న ప్రసాద వితరణనను బంధం శ్రీనివాసరెడ్డి – అనసూయ మధుసూదన్ రెడ్డి – జ్యోతి వారి కుమారులు ఆశ్రిత్ కుటుంబ సభ్యులు అన్నప్రసాద వితరణ నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసి వేద పండితులతో ఆశీర్వాదం తీసుకున్నారు. అన్నప్రసాద వితరణ దాత మాట్లాడుతూ ఈ భరతఖండం వేద వ్యాసుడు వెలసిన వేద భూమి ఎందరో ఋషులు మునులు తపస్సు చేసిన పుణ్యభూమి అని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరు హిందూ ధర్మం కోసం దేశ ఐకమత్యం కోసం కలిసికట్టుగా ఐకమత్యంగా ముందుండి హిందూ ధర్మాన్ని కాపాడుకోవాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప దేవాలయం అధ్యక్షులు కామిశెట్టి భాస్కర్ గురుస్వామి ఉపాధ్యక్షులు తూర్పాటి శంకర్ గురుస్వామి ప్రధాన కార్యదర్శి చింతల సాయిలు గురుస్వామి, గురుస్వాములు సుక్క సుదర్శన్ కొలను స్వామిదాస్ చోల్లేటి పాండురంగచారి పాలమాకుల అశోక్ గంట నాగరాజు పాశం కృష్ణ పాశం సాయికుమార్ బైరు వెంకటేశం తూర్పాటి గోపీచంద్ తదితరులు పాల్గొన్నారు.

## అమిత్ షా క్షమాపణలు చెప్పాలి

### మేడ్చల్ జిల్లా షెడ్యూలు కులాల సేవా సంఘం అధ్యక్షులు



**ఉప్పల్, డిసెంబర్ 20 (నిఘా న్యూస్):** ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి మేడ్చల్ జిల్లా షెడ్యూల్డ్ కులాల సేవా సంఘం అధ్యక్షులు మాస శేఖర్ ఉప్పల్ రింగ్ రోడ్డులోని అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురించి కేంద్ర హోమ్ శాఖ మంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ ఆయన వెంటనే క్షమాపణ చెప్పకపోతే రాబోయే రోజుల్లో అంబేద్కర్ వారసులం బిజెపికి తగిన బుద్ధి చెప్పవలసి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జాతీయ నాయకులు రాజీవ్ వస్తాద్ సత్యనారాయణ ప్రశాంత్ బల్వంత్, సుధీర్ చైతన్య తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు

### ఆరోగ్య విస్తరణ అధికారి శిఖా శాంసన్



**బెల్లంకొండ, డిసెంబర్ 20 (నిఘా న్యూస్):** రెండు దశల్లో అంగన్వాడి స్కూల్ పిల్లలకు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల పిల్లలకు ఉన్నత పాఠశాల పిల్లలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించేందుకు ప్రభుత్వం నుంచి ఆదేశాలు అందాయి. అంగన్వాడి కేంద్రాల నుంచి ఉన్నత పాఠశాలలో చదివే విద్యార్థుల వరకు అందరికీ ప్రభుత్వము హెల్త్ స్క్రీనింగ్ నిర్వహిస్తుంది. మొదటి దశలో ఏఎన్ఎం మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్ లు అంగన్వాడి కేంద్రాలు ప్రభుత్వ పాఠశాలలకు వెళ్లి విద్యార్థులకు స్క్రీనింగ్ చేస్తారు ఈ స్క్రీనింగ్ లో ఏవైనా సమస్యలు ఉన్నట్లు గుర్తిస్తే రెండో దశ స్క్రీనింగ్ కోసం దగ్గరలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తీసుకువెళ్తారు అక్కడ వైద్యులు మరోసారి పూర్తి స్థాయిలో పరీక్షించి అవసరమైన మందులు ఇస్తారు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం స్థాయిలో పరిష్కరించని సమస్యలను ఉన్నత స్థాయి కేంద్రానికి పంపాల్సిందిగా ఆదేశాలు వచ్చాయి అంటే డిస్టిక్ ఎర్లీ ఇంటర్వెన్షన్ సెంటర్ డైట్ సెంటర్ కు తీసుకువెళ్లాల్సి ఉంటుంది అందుకు అవసరమైన సదుపాయాలను ప్రభుత్వం సమకూరుస్తుంది. విద్యార్థుల్లో ఆరోగ్యపరమైన సమస్యలు ముందస్తుగా గుర్తించటానికి నిర్వహిస్తున్న హెల్త్ స్క్రీనింగ్ జరుగుతున్న తీరును ఆరోగ్య విస్తరణ అధికారి శిఖా శాంసన్ శుక్రవారం పరిశీలించారు. ప్రాథమిక ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు వైద్య సిబ్బంది చేపడుతున్న ఆరోగ్య పరీక్షలు స్క్రీనింగ్ వివరాలు రికార్డుల్లో తనిఖీ చేసి ఆన్ లైన్ నమోదు తీరును ఆయన పరిశీలించారు. వైద్య, ఉపాధ్యాయ సిబ్బంది సమన్వయంతో విద్యార్థుల ఆరోగ్య శ్రేయస్సుకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి శిఖా సంసన్ మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్ దివ్య, ఆరోగ్య కార్యకర్త ఝాన్సీ,ఆశా కార్యకర్తలు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సమగ్ర శిక్ష ఉద్యోగుల అర్ధనగ్న ప్రదర్శన



**జగిత్యాల, డిసెంబర్ 20 (నిఘా న్యూస్):** జగిత్యాల జిల్లా సమగ్ర శిక్ష ఉద్యోగులు ఉద్యోగాలను విద్యా శాఖలో విలీనం చేసి రెగ్యులర్ చేయాలని చేస్తున్న 12వ రోజుకు చేరింది. 15 సంవత్సరాలుగా పనిచేస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగులు అర్ధనగ్న ప్రదర్శన ద్వారా జగిత్యాల కలెక్టర్ కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేశారు. కార్యాలయాలు అయిన స్కూల్ కాంప్లెక్స్ లు, భవిత సెంటర్లు, కార్యాలయాలు యంఆర్సి,కేజీబీవీ పాఠశాలలు మూతపడటం వలన విద్యార్థులకు నష్టం జరుగుతుందని రాష్ట్ర ముఖ్యమంత్రి విద్యాశాఖ మంత్రి అయిన అనుముల రేవంత్ రెడ్డి వెంటనే స్పందించి విద్యా శాఖలో విలీనం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా బర్ల నారాయణ, ప్రధాన కార్యదర్శి కుడుకల రవీందర్, చిట్యాల రవి, ఫారుక్, శ్రీనివాస్, కేజీబీవీ పాఠశాలలో ప్రత్యేక అధికారులు శోభ రాణి, లావణ్య సిఆర్పి,పిజిసిఆర్టి లు, సమగ్ర శిక్ష లోని బోధన బోధ నేతల సిబ్బంది పాల్గొన్నారు.

# అక్రమ కేసులకు భయపడేది లేదు



### బిఆర్ఎస్ పార్టీ నాయకులు రావుల శ్రీధర్ రెడ్డి

**సంగారెడ్డి, డిసెంబర్ 20 (నిఘా న్యూస్):** రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాస్వామ్య విలువలను దిగజార్చుతూ అనైతిక చర్యలతో ముందుకు సాగుతోందని బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు రావుల శ్రీధర్ రెడ్డి ఆరోపించారు. శుక్రవారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు కేటీఆర్పై తప్పుడు కేసులు పెట్టి నిందితునిగా చూపేందుకు ప్రభుత్వం కుట్ర చేస్తూ%శీ%దన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన తప్పులను కేటీఆర్ ఎత్తి చూపడం వల్లనే ఈ తప్పుడు కేసులు పెట్టారని పేర్కొన్నారు. ఈ అక్రమ చర్యలతో ప్రజాక్షేత్రంలో ప్రభుత్వాన్ని ఎండగట్టడం ఖాయమని తెలిపారు. ఫార్ములా ఈ-రేస్‌లో అవినీతి జరగలేదని రావుల స్పష్టం చేశారు. ఫార్ములా ఈ ఆపరేషన్స్ (ఎఫ్ ఈ వో) సంస్థ తన ఖర్చులను రూ. 55 కోట్లుగా స్పష్టంగా ప్రకటించిందని రావుల వివరించారు. ఆ సంస్థ స్వయంగా ఖర్చులను వెల్లడించినప్పుడు అవినీతి ఎక్కడ జరుగుతుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అవగాహన లోపాలను ఎత్తి చూపారు. ఫార్ములా ఈ రేస్ పై అసెంబ్లీలో చర్చ పెట్టాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఫార్ములా ఈ రేస్ పై చర్చకు ముందుకు రావడంలేదని విమర్శించారు. కేటీఆర్‌పై ఈ కేసు ఉద్దేశపూర్వకంగా పెట్టారని ఆరోపించారు. అక్రమ కేసులకు బీఆర్ఎస్ పార్టీ అదరదు బెదరదని పేర్కొన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ వైఫల్యాలను నిలదీయడంతోనే కాంగ్రెస్ ప్రభుత్వం బీఆర్ఎస్ నేతలపై అక్రమ కేసులు పెట్టుందని తెలిపారు. ప్రజలను దృష్టి మళ్ళించే ప్రయత్నాలు కాంగ్రెస్ చేస్తుందని తెలిపారు. రాష్ట్ర మంత్రులు సీఐడి అధికారుల్లా, పోలీసుల్లా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ప్రజలు కల్పించిన అధికారాన్ని దుర్వినియోగం చేస్తున్నారని ధ్వజమెత్తారు. ఈ సమావేశంలో మాజీ సిడీసీ చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి, జైపాల్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు ఆర్ వెంకటేశ్వర్, కార్యదర్శి నర్సింలు, డాక్టర్ శ్రీహరి, విజేందర్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, జీవి శ్రీనివాస్, మల్ల గౌడ్, ఎర్రోళ్ల చిన్న, పరశురాం నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## తప్పిపోయిన చిన్నారిని అప్పగించిన పోలీసులు



**వేములవాడ , డిసెంబరు 20 (నిఘా న్యూస్):** వేములవాడ పట్టణం లోని హరిహర ఫంక్షన్ హాల్ వద్ద రెండు సంవత్సరాల బాలిక హన్సిక మిస్సింగ్. కోడిమ్యాల నుండి రమేష్ రమ్య దంపతులు గురువారం బందువుల పెళ్లి కోసం వేములవాడ కి వచ్చారు. రాత్రి బందువుల ఇంటి వద్దనే ఉండగా తెల్లవారు ఝామున బాలిక తప్పిపోయింది. ఆడుకుంటూ రోడ్డు దాటి ముందుకు చాలా దూరం వెళ్ళగా కుటుంబ సభ్యులు ఎంత వెతికినా దొరక లేదు. వెంటనే కుటుంబ సభ్యులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. దర్యాప్తు లో భాగంగా ప్రభు అనే యువకుడికి పాపం దొరకడంతో పోలీస్ స్టేషన్ లో అప్పగించాడు. తల్లిదండ్రులకి బాలిక ను అప్పగించారు. పాపను అప్పగించిన వ్యక్తిని పోలీసులు అభినందించారు.

# కూటమి ప్రభుత్వంలో ఆర్యవైశ్యులకు పెద్దపీట

## పిఠాపురం మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు నాగేంద్ర కుమార్



**జగ్గంపేటద, డిసెంబర్ 20 (నిఘా న్యూస్):** స్థానిక ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ కొత్త వెంకటేశ్వరరావు (కొండబాబు) ను వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ వైస్ ప్రెసిడెంట్ వెలగ వెంకట నగేష్ పిఠాపురం మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ఇమిడి శెట్టి నాగేంద్ర కుమార్, వాసవి కన్యకా పరమేశ్వరి భక్త సమాజం కార్యదర్శి కంచర్ల నగేష్ 'కర్ణాటకపు తాతాజీ మాజేటి సూర్య గణేష్ తదితరులు ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా నాగేంద్ర కుమార్ మాట్లాడుతూ ఆర్యవైశ్యులను గుర్తించి రాష్ట్ర కార్పొరేషన్ లో కాకినాడ జిల్లా నుంచి కొండబాబును ఆర్యవైశ్య డైరెక్టర్ గా నియమించడం పట్ల సంతోషం వ్యక్తపరిచారు. మండలం నుంచి విచ్చేసి వారిని ఘనంగా సత్కరించు కున్నామని, అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం పొట్టి శ్రీరాములు వర్ధంతిని ఘనంగా నిర్వహించడమే కాకుండా జనవరి 31 తేదీన వాసవి మాత ఆత్మార్పణ వేడుకలు కూడా అధికారికంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయడం ఆర్యవైశ్యులపై ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి కనపడుతుందని అన్నారు. కొత్త కొండబాబు మాట్లాడుతూ ఆర్యవైశ్యులను గుర్తించిన ప్రభుత్వ పెద్దలు చంద్రబాబు, పవన్ కళ్యాణ్, జ్యోతుల నెహ్రూ, జ్యోతుల నవీన్ కు కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా ఆర్యవైశ్యలలో చాలా పేదవారు కూడా ఉన్నారని వారికి కూడా జీవనోపాధి కల్పించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేసి కార్పొరేషన్ ద్వారా రుణాలు, గృహాలు, షాపులు ఏర్పాటు చేసుకునేందుకు ఆర్థిక సహాయం అందించేందుకు చేయూత ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో బోడ సతీష్ పిఠాపురం ఆర్యవైశ్య సంఘం చైర్మన్, ములుకురి వెంకటరాజు గుప్తా చేబ్రోలు ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు, కొత్త జగన్మోహన్ వాసవి క్లబ్ అధ్యక్షులు, చక్క వీరబాబు, ఆత్కూరి రాము, ఇమ్మిడిశెట్టి ప్రసాద్, కంచర్ల బద్రి, జగ్గంపేట ఆర్యవైశ్య ప్రముఖులు బి.నూకబాబు, బి వీరసత్య, కంచర్ల బాబు, దారా శ్రీనివాస్, మానేపల్లి వీర్రాజు గుప్తా, మాతం శెట్టి సాయిబాబా తదితరులు పాల్గొన్నారు.



ప్రమాదవశాత్తు గడ్డివాము దగ్ధమైన సంఘటన పెబ్బేరు మున్సిపల్ కేంద్రంలోని చెలిమిళ్ళ గ్రామంలో గురువారం అర్థరాత్రి చోటుచేసుకుంది. చెలిమిళ్ళ గ్రామానికి చెందిన రైతు కరుణాకర్ గౌడ్ తన పాడి పశువుల కోసం సుమారు లక్ష రూపాయల విలువైన పశుగ్రాసం నిల్వ చేసుకున్నాడు.గురువారం అర్ధరాత్రి ఆకస్మికంగా మంటలు చెలరేగాయి.

*-పెబ్బేరు, డిసెంబర్ 20 (నిఘా న్యూస్):*

## వరి ధాన్యాన్ని.. ఎప్పటికప్పుడు మిల్లులకు తరలించాలి

### అదనపు కలెక్టర్ జి.వెంకటేశ్వర్లు



**పెబ్బేరు, డిసెంబర్ 20 (నిఘా న్యూస్):** ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతుల నుంచి సేకరించిన వరి ధాన్యాన్ని ఎప్పటికప్పుడు మిల్లులకు తరలించాలని అదనపు కలెక్టర్ రెవెన్యూ జి.వెంకటేశ్వర్లు కొనుగోలు కేంద్రాల నిర్వాహకులను ఆదేశించారు.శుక్రవారం పెబ్బేరు మండల పరిధిలోని పెబ్బేరు మార్కెట్ యార్డు,కంచిరావు పల్లి ఐ.కే.పి, సహకార సంఘాల ద్వారా నిర్వహిస్తున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను అదనపు కలెక్టర్ సందర్శించారు.ధాన్యం సేకరణ నిబంధనల ప్రకారం జరగాలని,తేమ,తాలు,చెత్త లేకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని నిర్వాహకులను సూచించారు. సేకరించిన ధాన్యాన్ని నిర్దేశించిన మిల్లులకు ఎప్పటికప్పుడు తరలించాలని అదేవిధంగా ఆన్ లైన్ లో నమోదు చేయాలని నిర్వాహకులను ఆదేశించారు. అకస్మాత్తుగా వచ్చే వర్షాల నుండి ధాన్యానికి రక్షణ కల్పించే విధంగా టార్పాలిన్ లు అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు.

## అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేయటం సరికాదు



**పెబ్బేరు, డిసెంబర్ 20 (నిఘా న్యూస్):** రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ మీద అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హెూం మంత్రి అమిత్ షా దిష్టి బొమ్మను పెబ్బేరు పట్టణంలోని సుభాష్ చంద్రబోస్ చౌరస్తాలో అంబేద్కర్ యువజన సంఘం, అఖిలపక్షం ఆద్వర్యంలో అమిత్ షా దిష్టిబొమ్మను శుక్రవారం దహనం చేశారు. భారత రాజ్యాంగంతో దేశంలో కోట్లాది మంది అణగారిన వర్గాల గొంతుగా మారి అన్నీ వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేసిన విశ్వ జ్ఞాని బాబా సాహెబ్ అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేయటం సరికాదన్నారు. దేశంలో నెంబర్ 2 నేత అని చెప్పుకునే అమిత్ షా అవమానకర రీతిలో వాఖ్యలు చేయడం దురదృష్ట కరమని వారు అన్నారు. వెంటనే ఆయన వాక్యాలు వెనక్కి తీసుకుని భారత జాతికి క్షమాపణ చెప్పాలని వారు డిమాండ్ చేశారు.అలాగే ప్రధాని మోడీకి ఏమైనా చిత్తశుద్ధి ఉంటే తక్షణమే అమిత్ షా ను తన క్యాబినెట్ నుండి భర్తరఫ్ చెయ్యాలని,మొదటి నుండి అంబేద్కర్ మీద ఇష్ట రీతిన మాట్లాడడం భాజపా వారికి అలవాటే అని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు.అమిత్ షా క్షమాపణలు చెప్పని యెడల దేశ వ్యాప్తంగా భాజపాకు తీవ్ర ప్రతిఘటన తప్పదని వారు హెచ్చరించారు.

## జనవరి 27న హైదరాబాదులో ఎమ్మార్పీఎస్ సభ

### వేయి గొంతుకలు లక్ష డప్పులతో దండోరా సాంస్కృతిక ప్రదర్శన



**అడ్డగూడూరు, డిసెంబర్ 20 (నిఘా న్యూస్):** ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ సుప్రీంకోర్టు తీర్పును తెలంగాణలో వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సామాజిక ఉద్యమ నేత ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ నాయకత్వంలో జనవరి 27న హైదరాబాదులో జరిగే వేయి గొంతుకలు లక్ష డప్పులు దండోరా సాంస్కృతిక మహా ప్రదర్శన విజయవంతం చేయడానికి అడ్డగూడూరు మండల మాదిగ సోదరులంతా కృషి చేయాలని అడ్డగూడూరు మండల ఎమ్మార్పీఎస్ ప్రధాన కార్యదర్శి బాలెంల నరేష్ మాదిగ పిలుపునిచ్చారు.

## కొత్త ఆర్ఓఆర్ భూ భారతి చట్టం హర్షణీయం

### డాక్టర్ కంకల ఎలేందర్ కురుమ



**హైదరాబాద్, డిసెంబర్ 20 (నిఘా న్యూస్):** తెలంగాణ ప్రభుత్వం కొత్త ఆర్ ఓ ఆర్ 2024 భూభారతి చట్టాన్ని తీసుకురావడం హర్షణీయమని డాక్టర్ కంకల ఎలేందర్ కురుమ అన్నారు. శుక్రవారం తెలంగాణ అసెంబ్లీలోని మీడియా పాయింట్ వద్ద డాక్టర్ కంకల ఎలేందర్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఆర్ ఓ ఆర్ 2024 భూభారతి చట్టాన్ని తీసుకురావటం హర్షణీయమని పేర్కొన్నారు. గత ప్రభుత్వంలో తీసుకువచ్చిన ధరణి చట్టం లోని లోపాలను సవరిస్తూ రైతులకు తెలంగాణ ప్రజలకు మేలు చేసే విధంగా నూతన చట్టం ఉన్నదని అలాగే ప్రభుత్వ భూముల పరిరక్షణకు ఈ చట్టం ఉపయోగపడుతుందని అసైన్డ్ భూముల సమస్యను పరిష్కరిస్తూ భూభారతి చట్టాన్ని తీసుకువచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు.

# అంబేద్కర్ ను అవమానించిన.. అమిత్ షా ను బర్తరఫ్ చేయాలి

## సిఐటియు జిల్లా నాయకులు చింతల యాదయ్య డిమాండ్



**ఘట్ కేసర్, డిసెంబర్ 20 (నిఘా న్యూస్):** అంబేద్కర్ ను అవమానించిన అమిత్ షాను వెంటనే బర్తరాఫ్ చేయాలని సిఐటియు జిల్లా నాయకులు చింతల యాదయ్య డిమాండ్ చేశారు. ఘట్కేసర్ మండల కేంద్రంలోని వరంగల్ హైదరాబాద్ జాతీయ రహదారిపై సిఐటియు కార్యకర్తలు, నాయకులు కేంద్ర మంత్రి అమిత్ షా పార్లమెంటు సాక్షిగా అంబేద్కర్ ను అవమానించాడని నిరసిస్తూ అమిత్ షా దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ ను అవమానిస్తే భారత రాజ్యాంగాన్ని అవమానించినట్లేనని, భారత రాజ్యాంగాన్ని అవమానిస్తే ఈ దేశాన్ని దేశ ప్రజలను అవమానించినట్టేనని ఆయన అన్నారు. అమిత్ షా వాక్యాలు దేశ ప్రజలను, భారత రాజ్యాంగమును అగౌరపరిచినట్టేనని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి ఎన్ సబితా, కెవిపిఎస్ మండల అధ్యక్షురాలు చిలకమారి మహేశ్వరి, ఎన్ పి ఆర్ జిల్లా అధ్యక్షులు కొయ్యడ, చంద్రమోహన్, ట్రాన్స్పోర్ట్ యూనియన్ కార్యదర్శి కడమంచి యాదగిరి, కే.శోభ, కే.శ్రీలత, పాపయ్య, రఘు, సాయిలు, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్య వైశ్యుల క్యాలెండర్ ఆవిష్కరణ

## ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ సుజాత



**బాలాపూర్, డిసెంబర్ 20 (నిఘా న్యూస్):** ఆర్యవైశ్యుల అభ్యున్నతి కోసం తెలంగాణ ప్రభుత్వం ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేసిందని కార్పొరేషన్ చైర్పర్సన్ కల్వ సుజాత అన్నారు. శుక్రవారం వాసవీ ఫ్రెండ్స్ గ్రూప్ హస్తినాపురం, అమావాస్య అన్న ప్రసాద వితరణ ట్రస్ట్ సంయుక్తాధ్వర్యంలో ప్రచురించిన నూతన ఆంగ్ల సంవత్సర 2025 కాలమానికను ఆవిష్కరించిన కార్యక్రమంలో చింతపల్లి సాయి బాబా ఆలయ ట్రస్ట్ ఛైర్మెన్ మంచికంటి ధనుంజయ గుప్తా, ప్రణవ గ్రూప్ ఛైర్మెన్ బూర్గు రవి కుమార్, బండారి అశోక్ లతో కలిసి ఆమె ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వచ్చే నూతన సంవత్సరంలో భగవంతుని దయతో ప్రజలందరూ బాగుండాలని అన్నారు. ట్రస్ట్ చేస్తున్న సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆర్య వైశ్య సంఘం గౌరవాధ్యక్షులు కాసుల శ్రీనివాస్ గుప్తా, ముఖ్య సలహాదారు నాగబండి శ్రీనివాస్ గుప్తా, కార్యక్రమ నిర్వాహకులు సరాబు రవి కుమార్, ఎర్రం భాస్కర్ గుప్తా, మిరియాల భరతయ్య, డా ఎర్రం పూర్ణ శాంతి గుప్తా, తాళ్లపల్లి మమత, అమిరిసెట్టి వేణుగోపాల్, కుంచకూరి నరసింహా, తాళ్ళపల్లి నాగభూషణం, ఆలంపల్లి ప్రసాద్ స్వరాబు శివ లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర వాలీబాల్ పోటీలకు బందారం విద్యార్థులు




**సిద్దిపేట, డిసెంబర్ 20 (నిఘా న్యూస్):** సిద్దిపేట జిల్లా గజ్వేల్ నియోజకవర్గం కొండపాక మండలం బందారం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నంత పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికైనట్లు ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు సి హెచ్ రామచంద్రం తెలిపారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ మండల స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు చేపట్టిన క్రీడల్లో చురుగ్గా పాల్గొని సిఎం కప్పుతో పాటు రాష్ట్ర స్థాయి పోటీలకు కూడా ఎంపికవ్వడం పాఠశాలకు ఎంతో గర్వకారణమని అన్నారు. సిద్దిపేట జిల్లా కేంద్రంలో సీఎం కప్ క్రీడలను అట్టహసంగా నిర్వహించిన పోటీలో పాల్గొన్న పాఠశాల విద్యార్థిని విద్యార్థులు పద్దెనమిది మంది పాల్గొని కొండపాక మండలానికి ప్రథమ బహుమతి తేవడం అభినందనీయమని అన్నారు. రాష్ట్ర స్థాయి పోటీలకు జిల్లా పరిషత్ ఉన్నంత పాఠశాల నుండి చింతల అనూష, బట్ట అక్షయ, బట్ట రాణి, కిన్నెర భవానిలతో పాటు రాగుల దినేష్,కిన్నెర మహేష్ తేజ ఎంపికైనారని ప్రధానోపాధ్యాయులు సి హెచ్ రామచంద్రం తెలిపారు. ఈ నెలలో అట్టహసంగా చేపట్టిన సిఎం కప్ క్రీడల్లో గెలుపొందిన విద్యార్థులకు పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది విద్యార్థులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు వి.నర్సిరెడ్డి, ఎస్.బాల కనకయ్య, బి.శ్రీనివాస్ రెడ్డి, పి/భాగ్యలక్ష్మి, ఎం.మల్లారెడ్డి, సిహెచ్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# చౌటుప్పల్ లో టీజేఎస్ సభ విజయవంతం




**చౌటుప్పల్, డిసెంబర్ 20 (నిఘా న్యూస్):** చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో జిల్లా ప్లీనరీ టీజేఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. ఈ సభకు అధ్యక్షత వహించిన దేశపాక శ్రీనివాస్ జిల్లా అధ్యక్షుడు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హాజరైన తెలంగాణ జన సమితి రాష్ట్ర అధ్యక్షుడు సభను ఉద్దేశించి ప్రసంగించారు. పేద ప్రజల కోసం ప్రతినిత్యం ప్రజల్లో పార్టీ ఉంటుందని. ప్రొఫెసర్ కోదండరామ్ అన్నారు. యాదాద్రిభువనగిరి జిల్లా సమస్యలపై మా పార్టీ ఆధ్వర్యంలో ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజా సమస్యలను పరిష్కరించడానికి పార్టీ కృషి చేస్తుందని వివరించారు. తెలంగాణ రాష్ట్రంలో అసెంబ్లీలో జరిగిన సంఘటన గురించి. మాట్లాడుతూ తప్పు చేసిన వ్యక్తులే అసెంబ్లీని అడ్డుకోవడం చట్ట విరుద్ధమని ఆయన పేర్కొన్నారు.ఒక వ్యక్తి కోసం పార్టీ నడిస్తే అది రాజరికం అవుతుందని ప్రజాస్వామ్యంలో ప్రజల పైన భారంగా మారుతుందని ప్రజల అవసరాలకు అనుగుణంగా పార్టీలు నడవాలని ఆయన సూచించారు. కేటీఆర్ ప్రజా సొమ్మును దుర్వినియోగం చేశాడని చట్టం ప్రకారమే జనం సొమ్మును వినియోగించాలి. చట్టం చేయకుండా డబ్బులు తీయడం చట్టానికి విరుద్ధం అందుకు చట్టం తన పని చేస్తుందని. చట్టానికి ఎవరు అతీతులు కారని ఆయన స్పష్టం చేశారు. అంతకుముందు పార్టీ ప్లీనరీని ప్రారంభించడానికి వచ్చిన తెలంగాణ జన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధర్మార్జున్ జెండాను ఆవిష్కరించారు. అనంతరం సభ ప్రారంభించి అమరవీరులకు నివాళులర్పించారు .ప్రొఫెసర్ కోదండరాం ముఖ్యఅతిథిగా హాజరై ప్రజలను చైతన్య పరిచారు. పార్టీ అభివృద్ధి కోసం 12 తీర్మానాలను ఆమోదించింది. రానున్న రోజుల్లో పార్టీ 12 తీర్మానాలను ప్రజలకు అందుబాటులో తీసుకురావడానికి కృషి చేస్తారని ప్రొఫెసర్ కోదండరాం ఆదేశించారు. ఈ కార్యక్రమంలో టీజేఏసీ జిల్లా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. మరొకసారి జిల్లా అధ్యక్షునిగా దేశపాక శ్రీనివాసన్ అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శిగా గంగాసాని శ్రీనివాస్ రెడ్డి ఉపాధ్యక్షునిగా డాక్టర్ నకరకంటి అశోక్ సహాయ కార్యదర్శిలుగా ఆంజనేయ చారి మందాల బాలకృష్ణారెడ్డి నూతనంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు లక్ష్మారెడ్డి టీజేఎస్ నల్లగొండ జిల్లాఅధ్యక్షులు పన్నాల గోపాల్ రెడ్డి. ఉపాధ్యక్షులు మల్ల యాదయ్య మండల పార్టీ నాయకులు బలిక నరసింహ. జమ్మి గిరిబాబు కొత్తపెల్లి గోవర్ధన్ గడ్డం యాదగిరి అశోక చారి దయానందం, కళాకారుడు కూన యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## నూరు శాతం పన్ను వసూలుపై దృష్టి పెట్టండి

### రాజమండ్రి మున్సిపల్ ఆర్డీ నాగ నరసింహారావు



**పెద్దాపురం, డిసెంబర్ 20 (నిఘా న్యూస్):** ఈ ఆర్థిక సంవత్సరం చివర నాటికి నూరుశాతం పన్ను వసూలపై పురపాలక సంఘాలు, కార్పోరేషన్లు ప్రత్యేక దృష్టి పెట్టాలని రాజమండ్రి మున్సిపల్ ఆర్డీ నాగ నరసింహారావు పేర్కొన్నారు. రాజమండ్రి రీజియన్ పరిధిలోని మున్సిపల్ కార్పోరేషన్లు, కమిషనర్లుతో శుక్రవారం పెద్దాపురం మున్సిపల్ కార్యాలయంలో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మొండి బకాయిలపై కమిషనర్లు దృష్టి పెట్టాలని కోరారు.ప్రతి ఒక్కరూ రోజు వారి టార్కెట్లు నిర్ధేశించుకుని పన్ను వసూలు చేయాలని చెప్పారు.మున్సిపాలిటీ ఆర్థిక పరిపుష్టికి పన్ను వసూలే కీలకమన్నారు.శానిటేషన్ల విషయంలో క్షేత్ర స్థాయిలో మెరుగైన ఫలితాలు సాధించాలని ఆదేశించారు.శాలీడ్ వేస్టు మేనేజ్ మెంటు సక్రమంగా అమలు జరిగేలాగ కమిషనర్లు పూర్తి భాధ్యత తీసుకోవాలన్నారు. ప్రభుత్వ లక్ష్యాల కనుగుణంగా కమిషనర్లు రోజు వారీ టార్గెట్లు నిర్దేశించుకోవాలని ఆదేశించారు.

## ఆరోగ్య కేంద్రంలో క్రిస్మస్ వేడుకలు

### డాక్టర్లు సిబ్బంది సేవాగుణం అలవరచుకోవాలి

### ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.చంద్రప్రియ



**వికారాబాద్, డిసెంబర్ 20 (నిఘా న్యూస్):** ఏసుప్రభు మార్గంను అనుసరించి ప్రతి ఒక్కరు సేవా భావం అలవర్చుకోవాలని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్/చంద్రప్రియ వెల్లడించారు. కొడంగల్ పట్టణ కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్/చంద్రప్రియ ఆధ్వర్యంలో ఏసుప్రభు జన్మదినం వేడుకలు ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి ఒకరికి ఒకరు పంచుకున్నారు. ఒకరికి ఒకరు ఏసుప్రభు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుకున్నారు. దీంతో ఆరోగ్య కేంద్రంలో పండుగ వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో నర్సింగ్ కళాశాల వైస్ ప్రిన్సిపల్ సునీత, డాక్టర్ సాకేత్, డాక్టర్ సిద్ధార్థ్, నర్సింగ్ సిబ్బంది, ఆసుపత్రి వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## తిరుమలకుంటలో ఇందిరమ్మ ఇళ్ల సర్వే

### వివరాలు సేకరిస్తున్న పంచాయతీ సెక్రెటరీ కె.కార్తీక్



**అశ్వారావుపేట, డిసెంబర్ 20 (నిఘా న్యూస్):** పట్టణ ప్రాంతాల్లో అద్దె ఇళ్లల్లో నివాసం ఉంటూ కూలీ పనులు చేసుకుంటూ కుటుంబాలను పోషించుకుంటున్న నిరుపేదల సొంతింటి కల సాకారం చేసే లక్ష్యంతో ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల మంజూరుకు చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా అశ్వారావుపేట మండలం, తిరుమలకుంట పంచాయతీలోని ఇందిరమ్మ ఇళ్ల సర్వే ముమ్మరంగా కొనసాగుతోంది. ఈ సర్వేకు ప్రత్యేక యాప్ రూపొందించారు. పంచాయతీ సెక్రెటరీ కె.కార్తీక్ ఆధ్వర్యంలో ప్రతి ఇంటికి వెళ్లి వివరాలు సేకరిస్తున్నారు. ప్రస్తుతం ఉన్న ఇల్లు వివరాలతో పాటు అద్దెకు ఉంటే ఆ వివరాలు, దరఖాస్తుదారుల ఫొటో, ఇంటి లొకేషన్ వంటి వాటిని యాప్లో అప్లోడ్ చేస్తున్నారు. ఒక వేళ ఇంటి స్థలం ఉంటే ఆ వివరాలను సేకరిస్తున్నారు.

## రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దహనం



**వరంగల్, డిసెంబర్ 20 (నిఘా న్యూస్):** భారతీయ జనతా పార్టీ ఎంపీలు ప్రతాప్ చంద్ర సారంగి, ముఖేష్ రాజపుత్ లపై పార్లమెంటు ఆవరణలో జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తూ బీజేవైఎం వరంగల్ జిల్లా ఆధ్వర్యంలో బిజెపి నాయకులతో కలిసి పోచం మైదాన్ జంక్షన్లో రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దగ్ధం చేసిన బిజెపి వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్. ప్రజాస్వామ్య దేశం లో దేవాలయం లాంటి పార్లమెంటు వద్దనే ఈ దాడి జరగడం దారుణం. కాంగ్రెస్ పార్టీ నాయకులు, రాహుల్ గాంధీ బలవంతంగా తోయటంతోనే వారు గాయపడ్డారని తెలిసింది. ప్రజాస్వామ్యంలో భౌతిక దాడులకు తావులేదు. కాంగ్రెస్ పార్టీకి ప్రజాస్వామ్యం మీద నమ్మకం లేకనే ఇటువంటి దాడులకు పాల్పడుతున్నారని, కాంగ్రెస్ పార్టీ, రాహుల్ గాంధీ అధికారం లేక పూర్తి గా అసహనంతో ఉన్నారు. అందువల్లనే ఈ దాడులు జరుగుతున్నాయి. వెనుకబడిన వర్గాలకు చెందిన వ్యక్తులు మీద దాడి చేయడమనేది కాంగ్రెస్ పార్టీకి పరిపాటిగా మారింది. ప్రజాస్వామ్యవాదులందరూ దీన్ని ఖండించాలి. రాహుల్ గాంధీ మీద, ఈ ఘటనకు పాల్పడిన వారందరి మీద కేసు నమోదు చేసి, విచారణ జరిపి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.

## మున్సిపల్ కార్యాలయంలో.. ప్రధాని ఫోటో ఏర్పాటు చేయాలి

### బిజెపి పట్టణ అధ్యక్షులు నరేంద్ర రావు



**ప్రొద్దుటూరు, డిసెంబర్ 20 (నిఘా న్యూస్):** మున్సిపల్ కార్యాలయంలో ప్రధాని నరేంద్ర మోడీ ఫోటో ఏర్పాటు చేయాలని బిజెపి పట్టణాధ్యక్షులు వంకదారి నరేంద్ర రావు కోరారు. ఈ సందర్భంగా శుక్రవారం మున్సిపల్ ఆఫీసు నందు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఫోటోను భారతీయ జనతా పార్టీ ప్రొద్దుటూరు పట్టణ కమిటీ మున్సిపల్ కమిషనర్ కి అందజేశారు. ఈ విషయమై సానుకూలంగా స్పందించిన ఆయన నరేంద్ర మోడీ చిత్రపటాన్ని ఆఫీసులో ఉంచుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా మోర్చా కోశాధికారి వంకదార జయలక్ష్మి, పట్టణ మహిళా అధ్యక్షురాలు ఎన్ కుమారి, రవితేజ, విక్రమ్, గంగిరెడ్డి, సిద్ధార్థ, గౌస్, కార్యదర్శి సుంకు గురు ప్రసాద్, నాగరాజు శర్మ, ప్రశాంత్ భారతీయ జనతా పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సెమీక్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న మంత్రులు



**బెల్లంకొండ, డిసెంబర్ 20 (నిఘా న్యూస్):** పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన సెమీక్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న పెదకూరపాడు నియోజకవర్గ శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ చీఫ్ విప్ జీవి ఆంజనేయులు పల్నాడు జిల్లా అధ్యక్షులు కొమ్మాలపాటి శ్రీధర్, మాజీ మంత్రి చిలకలూరిపేట నియోజకవర్గ శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు, నరసరావుపేట శాసనసభ్యులు చదలవాడ అరవింద్ బాబు, గ్రంథాలయ సంస్థ చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## మానకొండూర్ లో కోతుల బీభత్సం



**కరీంనగర్, డిసెంబర్ 20 (నిఘా న్యూస్):** మానకొండూర్ నియోజకవర్గంలో పగలు రాత్రి తేడా లేకుండా వానరాలు బీభత్సం సృష్టిస్తున్నాయి. ప్రజలను భయ భ్రాంతులకు గురి చేస్తున్నాయి ఇంట్లోకి దూరి ఇంట్లో ఉండే చిరు ధాన్యాలు వస్తువులు తీసుకెళు న్నాయి. వానరాలు గుంపులు గుంపులుగా తిరుగుతూ ప్రజలను ఇంటి నుంచి బయటికి రాకుండా భయభ్రాంతులకు గురిచేస్తున్నాయి. పట్టణవాసులు పాలకవర్గం కు మరియు ఎమ్మెల్యేకు మొరపెట్టుకున్న పట్టించుకోవడంలేదని గ్రామ ప్రజలు మొర పెట్టుకుంటున్నారు. ఇప్పటికైనా స్పందించి వానరాలు బారి నుండి కాపాడాలని ప్రజలు కోరుకుంటున్నారు.

## నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ



**మేడిపల్లి, డిసెంబర్ 20 (నిఘా న్యూస్):** సెమీ క్రిస్మస్ పండుగ సందర్భంగా పీర్జాదిగూడా మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు శ్రీలత నాయక్ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రష్ యాదవ్, పిఎంసి మేయర్ అమర్ సింగ్, డిప్యూటీ మేయర్ కుర్ర శివకుమార్ గౌడ్ ను మేడిపల్లి కెనరా నగర్ బాపిస్ట్ చర్చ్ ప్రతినిధులు కలిసి సెమీ క్రిస్మస్ వేడుకలకు హాజరైనారు. ఈ సందర్భంగా వారిచే 2025 సంవత్సర క్యాలెండర్ ను వారి చేతుల మీద ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉషాకిరణ్ పాస్టర్ శ్రీనివాస్ నాయక్, జనరల్ సెక్రెటరీ మధు బాబు, ట్రెజరర్ చేతన్, సంఘ పెద్దలు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి



**మనోహరాబాద్, డిసెంబర్ 20 (నిఘా న్యూస్):** మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలం దండుపల్లి సమీపంలో వెనుక నుండి వస్తున్న డీసీఎం టీవీఎస్ ఎక్సెల్ వాహనాన్ని ఢీకొట్టడంతో నత్తి మల్లేష్ అనే వ్యక్తికి తలకు తీవ్ర గాయాలయ్యాయి. కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు వివరాలు ఇలా ఉన్నాయి, మేడ్చల్ మండలం సుతారిగూడ నుండి తూప్రాన్ కు తన సొంత పని నిమిత్తం వచ్చి తిరిగి వెళ్లే క్రమంలో దండుపల్లి సమీపంలో రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. సమీపంలోని కొందరు వ్యక్తులు వారి కుటుంబ సభ్యులకు సమాచారం ఇవ్వగా వారు చేరుకొని గాయాలతో పడి ఉన్న నత్తి మల్లేష్ ను చికిత్స నిమిత్తం మెడిసిటి ఆసుపత్రికి తరలించారు. తలకు తీవ్ర గాయం కావడంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందడం జరిగింది. కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేపట్టి శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం తూప్రాన్ లోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించామని మనోహర్బాద్ ఎస్ఐ తెలిపారు.

# ప్రతీ నెల మూడవ శుక్రవారం.. స్వాభిమాన్ వినతుల స్వీకరణ

- దివ్యాంగులలో సృజనాత్మకత వెలికి తీసి ప్రోత్సహించాలి
- జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్



**శ్రీకాకుళం, డిసెంబరు 20 (నిఘా న్యూస్):** దివ్యాంగులలో సృజనాత్మకత వెలికి తీసి వారిని ప్రోత్సహించాలి, ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనం పొంది ఉన్నత లక్ష్యాలను సాధించాలని, దివ్యాంగులు ఎందులోనూ తీసిపోరని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అన్నారు. ప్రతీ నెల మూడవ శుక్రవారం స్వాభిమాన్ వినతుల స్వీకరణ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో జిల్లాలో వివిధ మండలాల నుంచి వచ్చిన దివ్యాంగుల నుండి జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్,జిల్లా రెవిన్యూ అధికారి అప్పారావు,జిల్లా పరిషత్ సిఈఓ శ్రీధర్ రాజు, దివ్యాంగుల సంక్షేమ శాఖ ఏడి కవితతో కలసి వినతులు స్వీకరించారు. స్వాభిమాన్ వినతుల స్వీకరణ కార్యక్రమానికి ఒక్క దరఖాస్తు అందింది. జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ మాట్లాడుతూ అర్హులైన దివ్యంగులకి అన్ని విధాలుగా అండగా నిలిచి, ప్రభుత్వ పరంగా చేయూత నివ్వడం జరుగుతుందని, ప్రతీ నెల మూడవ శుక్రవారం దివ్యాంగులకు ప్రత్యేక గ్రీవెన్స్ (స్వాభిమాన్) వినతుల స్వీకరించడం జరుగుతుందన్నారు. ఈఅవకాశాన్ని ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని, దివ్యాంగులు ఎందులోనూ తీసిపోరన్నారు. దివ్యాంగుల పట్ల సానుభూతి, దయ చూపాల్సిన అవసరం లేదన్నారు. వారిలోని సృజనాత్మకత వెలికి తీసి ప్రోత్సహం అందించడం ముఖ్యం అని కలెక్టరు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డి.సి.హెచ్.యస్.డా.కళ్యాణబాబు, జిల్లా వైద్య ఆరోగ్య అధికారిణి డా.బి.మీనాక్షి, జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారి సాయికుమార్, జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ, పి.డి కిరణ్ కుమార్, జిల్లా విద్యా శాఖాధికారి తిరుమల చైతన్య, గృహ నిర్మాణం సంస్థ పి. డి నగేష్, జిల్లా ఉపాధి కల్పనాధికారి సుధా, లీడ్ బ్యాంకు మేనేజర్ సూర్య కిరణ్, ఎస్.ఇ కార్పొరేషన్ ఇడి గడేమ్మ, జిల్లా నలుమూలల నుంచి పలువురు దివ్యాంగులు, బధిరులు తదితరులు హాజరయ్యారు.

# ఘనంగా అమర రాజా వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు




**తిరుపతి, డిసెంబర్ 20 (నిఘా న్యూస్):** వివిధ పరిశ్రమ రంగాలలో కార్యకలాపాలు నిర్వహిస్తున్న రెండు బిలియన్ డాలర్ల బహుళ జాతి సంస్థ అమర రాజా గ్రూప్, తమ 39 వ వ్యవస్థాపక దినోత్సవాన్ని ఉత్సాహంగా జరుపుకుంది. 1985లో అమర రాజా పవర్ సిస్టమ్స్‌గా కార్యకలాపాలను ప్రారంభించిన గ్రూప్ ఇప్పుడు ఆరు కంపెనీలు, 17 వ్యాపారాలు, 18,500ం ఉద్యోగులతో అభివృద్ధి చెందింది. ఫౌండేషన్ డే వేడుకలో భాగంగా, మెరుగైన అవకాశాలకు మెరుగైన ప్రాప్యతను అందించే గ్రూప్ వారసత్వాన్ని ముందుకు తీసుకెళ్లడానికి అమర రాజా బెటర్ వే అవార్డు విజేతలను ప్రకటించింది. ఈ కార్యక్రమంలో ముగ్గురు గ్రామీణ పారిశ్రామికవేత్తలను ఎంపిక చేసి, వారికి రూ. 3 లక్షల నగదు బహుమతి, అమర రాజాకు చెందిన మార్కెటింగ్, హెచ్ఆర్, ఫైనాన్స్, సప్లై చెయిన్ సిఎక్స్ఓ లతో ఒక సంవత్సరం పాటు మెంటర్‌షిప్ అందిస్తారు. పబ్లిక్ స్పీకర్, వ్యవస్థాపకుడు, పరోపకారి ఎంఐటి, మొదటి అంతర్జాతీయ అంధ విద్యార్థి శ్రీకాంత్ బొల్లా తన స్ఫూర్తిదాయకమైన ప్రయాణంను వివరిస్తూ ఉద్యోగులకు ప్రేరణ కల్పించారు. తమిళనాడుకు చెందిన అంతరం బృందం శాస్త్రీయ, సమకాలీన రీతులను మిళితం చేసి ఉత్సాహ పూరితమైన నృత్యాన్ని ప్రదర్శించారు. ఆకర్షణీయమైన ప్రదర్శనలను రూపొందించారు. ఈ సందర్భంగా అమర రాజా గ్రూప్ చైర్మన్ జయదేవ్ గల్లా ఈ సంవత్సరం, మేము 3ఎక్స్, ఎక్సీడ్, ఎక్స్‌పాండ్, ఎక్సెల్" అనే నేపథ్యం స్వీకరిస్తున్నందున, మేము మా గత విజయాలను జరుపుకుంటున్నాము, ఉత్సాహపూరితమైన భవిష్యత్తుపై దృష్టి పెడుతున్నాము. గత 39 ఏళ్లలో, మేము నిర్వహిస్తున్న పరిశ్రమలను పునర్నిర్వచించాము. గొప్ప విజయాలతో ముందుకు సాగుతున్నాముఅని అన్నారు. ఈ వేడుకలకు అమర రాజా వ్యవస్థాపక చైర్మన్ డా. రామచంద్ర నాయుడు గల్లా, గల్లా అరుణ కుమారి,డాక్టర్ రమాదేవి గౌరినేని, హర్షవర్ధన్ గౌరినేని, విక్రమాదిత్య గౌరినేని, సిద్ధార్థ్ గల్లా, అశోక్ గల్లా గ్రూప్ ఆపరేషన్స్ హెడ్ నరసింహులు నాయుడుతో సహా అగ్ర నాయకత్వం పాల్గొన్నారు.

# క్రిస్టమస్ ఆరాధనలో నూతన వస్త్రముల పంపిణీ



## ఏపీబీసీ చైర్మన్ డాక్టర్ యలమంచిలి ప్రవీణ్

**తిరుపతి, డిసెంబర్ 20 (నిఘా న్యూస్):** బాప్టిస్ట్ మినిస్ట్రీస్ వారి 40 వార్షికోత్సవంలో క్రిస్టమస్ ఆరాధనలో ఏపీబీసీ చైర్మన్ డాక్టర్ యలమంచిలి ప్రవీణ్ ముఖ్య వక్తగా పాల్గొని నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించి అందరికీ పంచి పెట్టారు. నూతన వస్త్రములు పంపిణీ చేశారు. శుక్రవారం కృష్ణా జిల్లా వేల్పూరు గ్రామంలో మాప్రే బాప్టిస్ట్ మినిస్ట్రీస్ వారి 40 వార్షికోత్సవం, సెమి క్రిస్మస్ వేడుకలు బిషప్ జాన్ పాల్ ఆధ్వర్యంలో నిర్వహించారు. క్రిస్టమస్ ఆరాధన లో పాల్గొన్న ఏపీబీసీ చైర్మన్ డాక్టర్ యలమంచిలి ప్రవీణ్, విజయనగరం నుంచి ఏపీబీసీ ప్రెసిడెంట్ బిషప్ బాలరాజు, తెలప్రోలు నుంచి బిషప్ డీడో డీన్ జాకబ్, చోడవరం నుంచి ఆర్చ్ బిషప్ సాల్మన్ రాజు, అన్నవరం నుంచి పాస్టర్ దువ్వూరి జోజి, పోరంకి నుంచి పాస్టర్ ఇశ్రాయేలు, ఉప్పులూరు గ్రామం నుంచి పాస్టర్ పాల్ హగ్గయి, పోరంకి నుంచి పాస్టర్ ఫిలిప్పు, కోలవెన్ను నుంచి పాస్టర్ కొక్కిలిగడ్డ రత్నకుమార్, జాన్ పాల్ ఫ్యామిలీ మెంబర్స్ ఎం.ఉదయలక్ష్మి, ముల్లంగి శోభారాణి, పులిమామిడి మేరీ, లాం సృజన, వేజెండ్ల సులోచన, కొక్కిలగడ్డ దివ్య జ్యోతి కుటుంబాల సమక్షంలో మప్రే బాప్టిస్ట్ మినిస్ట్రీస్ సంఘ సభ్యుల ఆధ్వర్యంలో ఏపీబీసీ చైర్మన్ డాక్టర్ యలమంచిలి ప్రవీణ్ కుమార్ సమక్షంలో నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించబడినది. విచ్చేసిన అందరికీ ఉచితంగా క్యాలెండర్ వృద్ధులకు నూతన వస్త్రములు బహుకరించారు. బిషప్ పి.జాన్ పాల్ వేల్పూరు తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ కోసం చెట్లను పెంచాలి

### ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**ఉప్పల్, డిసెంబర్ 20 (నిఘా న్యూస్):** పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ చెట్లను పెంచడం మనందరి బాధ్యత అని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. శుక్ర వారం బేగంపేట్ లోని నీరజ్ పబ్లిక్ స్కూల్ లో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో భాగంగా విద్యార్థులకు మొక్కలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంక్రీట్ జంగిల్ గా మారుతున్న నగరంలో చెట్ల పెంపకం ఆవశ్యకత ఎంతో ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డితో పాటు బ్రిటిష్ డెప్యూటీ హై కమిషనర్ ఎంసి గారిత్ వ్యన్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నీరజ్ పబ్లిక్ స్కూల్ ఫౌండర్ జ్యోతి రెడ్డి, ఎకో చైర్మన్ విశాల్ రాజ్, ఎమ్మెల్యే తనయుడు బండారి అఖిల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వీధి కుక్కల దాడిలో 12 గొర్రెల మృతి



**ధర్మపురి, డిసెంబర్ 20 (నిఘా న్యూస్):** నియోజకవర్గంలోని ధర్మారం మండలం నర్సింగాపూర్ గ్రామానికి చెందిన బద్దం సుధాకర్ రెడ్డికి చెందిన గొర్రెల మందపై గురువారం రాత్రి వీధి కుక్కలు దాడి చేశాయి. ఈ ఘటనలో 12 గొర్రెలు మృతి చెందినట్లు బాధితుడు తెలిపారు. గొర్రెల మృతితో తనకు తీవ్ర ఆర్థిక నష్టం వాటిల్లిందని, ప్రభుత్వం తరపున ఆదుకోవాలని కోరారు. అలాగే గ్రామంలో వీధి కుక్కల బెడద ఎక్కువగా ఉందని స్థానికులు తెలిపారు.

# ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే సుఖప్రసవాలు అధికం



**వికారాబాద్ం, డిసెంబర్ 20 (నిఘా న్యూస్)ః** మహిళలు గర్భం దాల్చిన నాటి నుండి ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి, డాక్టర్లను సంప్రదించి, డాక్టర్ల సూచనల ప్రకారం క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేసుకోవాలని డా. విద్యాప్రియ వెల్లడించారు. కొడంగల్ నియోజకవర్గంలోని అంగడి రాయచూర్ గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ విద్యాప్రియ గర్భిణీ స్త్రీలకు, ప్రజలకు వైద్య సేవలు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డాక్టర్ల సూచనల ప్రకారం గర్భిణి స్త్రీలు ఆరోగ్య పరీక్షలు చేసుకుంటే, గర్భిణీ స్త్రీ ఆరోగ్యంతో పాటు, గర్భంలో ఉండే పిండం ఆరోగ్య పరిస్థితి స్పష్టంగా తెలుస్తుందని, తద్వారా గర్భిణీ స్త్రీ కి, గర్భంలో ఉండే పిండానికి నాణ్యమైన వైద్య సేవలు అందుతాయని స్పష్టం చేశారు. దీంతో సుఖప్రసవం సాఫీగా జరిగి తల్లి శిశువు ఇద్దరు ఆరోగ్యంగా ఉంటారని భరోసా కల్పించారు. ఆరోగ్య పరీక్షలలో భాగంగా రక్తహీనత పరీక్షలు సైతం చేయడం జరుగుతుందని తెలిపారు. రక్తహీనత ఉన్నట్లు ముందస్తుగా తెలిస్తే, మాత్రలు, ఔషధాలు, తగిన సూదులు ఇచ్చి, నాణ్యమైన వైద్య సేవలు అందించి రక్తహీనతను పూర్తిగా రూపుమాపడం జరుగుతుందని పేర్కొన్నారు. ప్రతి శుక్రవారం, ప్రతి సోమవారం గర్భిణీ స్త్రీలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించడంతో పాటు, వైద్య సేవలు అందించడం, ఆరోగ్య సలహాలు సూచించడం జరుగుతుందని తెలిపారు. కావున గర్భిణీ స్త్రీలందరూ ప్రభుత్వ ఆసుపత్రి వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# కలెక్టరేట్ ఎదుట భవన నిర్మాణ కార్మికుల ధర్నా






**మచిలీపట్నం, డిసెంబర్ 20 (నిఘా న్యూస్):** రాష్ట్ర వ్యాప్తంగా భవన నిర్మాణ కార్మికులు సుదీర్ఘ పోరాటాలు చేసి సంక్షేమబోర్డును సాధించుకున్నారు. వైయస్ఆర్ ప్రభుత్వంలో ఉచిత పథకాలు ఇస్తున్నామని కార్మికులకు సంబంధించిన సంక్షేమ బోర్డుని 12 14 మెమో తెచ్చి సంక్షేమ బోర్డు ద్వారా భవన నిర్మాణ కార్మికుల కుటుంబాలకు పెళ్ళికి, డెలివరికి, హస్పటలైజేషన్, అంగవైకల్యానికి, సహజ మరణానికి, ప్రమాద మరణానికి, అన్ రిజిస్టర్డ్ మరణానికి, అంత్యక్రియలకు సంక్షేమబోర్డు నుండి ఇచ్చే ఆర్థిక సహాయము నిలుపుదల చేస్తూ మేమో తెచ్చారు. ప్రస్తుత తెలుగుదేశం ప్రభుత్వం ఎన్నికల సమయంలో సంక్షేమ బోర్డు యధాతథంగా కొనసాగిస్తారని కార్మికులకు రావలసిన క్లెయిమ్స్ కి నిధులు విడుదల చేస్తానని తెలుగుదేశం ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామీని నిలుపుకోవాలని సంక్షేమ బోర్డులోని నిధులను భవన నిర్మాణ కార్మికులకే ఖర్చు చేయాలని ఉచిత ఇసుక విధానంలో దళారులు ఉండకూడదని పెండింగ్లో ఉన్న కార్మికుల ఐడి కార్డులు తక్షణమే ఇవ్వాలని బిల్డింగు సంబంధించిన శానిటరీ సిమెంటు ఐరన్ తదితర రేట్లు తగ్గించాలని డిమాండ్ చేస్తూ శు క్రవారం మచిలీపట్నం కలెక్టర్ ఆఫీసు ఎదుట కార్మికులు ధర్నా చేసి జిల్లా రెవిన్యూ ఆఫీసర్ అడిషనల్ జిల్లా మేజిస్ట్రేట్ కే చంద్రశేఖర్ రావుకి వినతి పత్రం అందజేశారు. జిల్లా ప్రధాన కార్యదర్శి కె.వి గోపాలరావు మాట్లాడుతూ కార్మికులు పనిచేసే నిర్మాణదారుల నుండి ఒక శాతం సెస్ ద్వారా వసూలు చేసిన నిధి నుండి 2009 నుండి 2019 వరకు వివిధ బెనిపిట్స్ ఇచ్చి ఉన్నారు. రాష్ట్రంలో వైయస్ఆర్ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి 1214 మెమో తెచ్చి నిర్మాణ కార్మికులకు ఇచ్చే బెనిఫిట్స్ ఆపమని ఆదేశాలు జారీ చేయడం జరిగింది. నూతన ఇసుక పాలసీ పేరుతో రాష్ట్రంలో ఉన్న 30 లక్షల భవన నిర్మాణ కుటుంబాలకు వైయస్ఆర్ ప్రభుత్వం తీరని ద్రోహం చేసింది. సంక్షేమబోర్డు కొనసాగించాలని రాష్ట్ర వ్యాప్తంగా బిల్డింగ్ కార్మికులు చేసిన ఆందోళనల్ని, ఉద్యమాలను, నిర్బంధాలు, అరెస్టుల ద్వారా అణచివేతకు పాల్పడటం వలన తగు గుణపాఠం చెప్పి గద్దె దింపటానికి నిర్మాణ కార్మికులు కృషి చేయడం జరిగింది. బిల్డింగ్ కార్మికుల జీవితాలకు గ్యారంటీ అయిన సంక్షేమ బోర్డుని కాపాడుకొనేందుకు చేసిన ఆందోళన కార్యక్రమాలకి టిడిపి, జనసేన మద్దతు ఇచ్చినవి. భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు కొనసాగిస్తామని, ఉచిత ఇసుక విధానం ప్రవేశ పెట్టి బిల్డింగ్ కార్మికులకు నుంచి భవిష్యత్ ఇస్తామని ఎన్నికల మ్యానిఫెస్టోలో వాగ్దానం చేసిన విధంగా తెలుగుదేశం, జనసేన కూటమి ప్రభుత్వం సంక్షేమ బోర్డుని పునరుద్ధరించాలని వారు కోరారు. వీరితోపాటు ఆర్.సురేష్, కె. వెంకటేశ్వరరావు, వేము పెదబాబు, ఏ.నాగేశ్వరరావు, శ్రీనివాసరెడ్డి, కొమ్మలపాటి రవి, ఆర్. కొండ, జయరాం, మండల సత్యనారాయణ తదితర భవన నిర్మాణ కార్మికులు పాల్గొన్నారు.

# దేశ ప్రజలను అవమానించిన అమిత్ షా

## కేంద్ర హెూం మంత్రి బహిరంగ క్షమాపణ చెప్పాలి

**పలమనేరు, డిసెంబర్ 20 (నిఘా న్యూస్):** కేంద్ర హెూమ్ మంత్రి అమిత్ షా దేశ ప్రజలకు బహిరంగ క్షమాపణ చెప్పాలని జాతీయ మానవ హక్కులు, అవినీతి నిర్మూలన సంస్థ జిల్లా నాయకులు డి.వి.మునిరత్నం, పార్థసారథి చేశారు. అందులో భాగంగా శుక్రవారం పలమనేరు పట్టణంలో మానవ హక్కుల కార్యాలయం నందు సాంబశివ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ భారతదేశ ప్రజలకు గుండెకాయలాగ రక్షణ కల్పించే విలువైన పదవిలో ఉండి రాజ్యాంగ నిర్మాత, బడుగు, బలహీన మైనార్టీల ఆశాజ్యోతి, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురించి పదేపదే మాట్లాడడం సరికాదని, భగవన్నామ స్మరణం చేస్తే స్వర్గ లోకం ప్రాప్తి చెందుతారని బాధ్యత రాహిత్యంగా మాట్లాడడం బావ్యం కాదన్నారు. దేశ ప్రజలు, రాజ్యాంగం, అంబేద్కర్, సమాజం పట్ల విలువ తెలియని వ్యక్తులు లాగా మాట్లాడుతున్నారంటే సభ్య సమాజం



తలదించుకునే విధంగా ఉందని అభిప్రాయం వ్యక్తం చేశారు. అమిత్ షా మాట్లాడిన అనుచిత వ్యాఖ్యల వలన దేశములోని 140 కోట్ల మంది మనోభావాలు దెబ్బ తిన్నాయని గుర్తు చేశారు. దేశ ప్రజల కోసం దిశా నిర్దేశం చేసే పార్లమెంటులో ప్రశాంతంగా జరగాల్సిన సమావేశం గంద్రగోళం మధ్య, నిరసనల మధ్య పార్లమెంట్ ప్రాంగణం దద్దరిల్లిపోవడానికి కేంద్ర హెూమ్ మినిస్టర్ కారణమన్నారు. అదేవిధంగా అంబేద్కర్ గురించి కేంద్ర హెూం మంత్రి చేసిన వ్యాఖ్యలకు ఆంధ్రప్రదేశ్లో బిజెపి మిత్రపక్షాలైన టిడిపి, జనసేన, వైఎస్ఆర్పిపి పార్టీల వైఖరి ఏమిటో ప్రజలకు సమాధానం చెప్పాలని నిలదీశారు. ప్రజాస్వామ్యములో బతుకుతున్న వివిధ రకాల మతాలు, కులాల ప్రజలు ఏ ఏ ఆచారాలు చేసుకోవాలో ఆయా ప్రజలకు తెలుసని ప్రత్యేకంగా కేంద్ర మంత్రి అమిత్ షా చెప్పాల్సిన అవసరం లేదని పేర్కొన్నారు. ఆయన మాట్లాడిన మాటలు చూస్తుంటే హిందుత్వంలోని మను వాదాన్ని, ప్రోత్సహించే విధంగా ఉందని, అయినా అంబేద్కర్ గురించి మాట్లాడితే దేశ ప్రజలు ఎవరిని క్షమించరనే విషయం అమిత్ షా లాంటోళ్లు తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సరస్వతి, బుజ్జమ్మ, గంగిరెడ్డి, ఆనంద్, సుదర్శన్, శివ, పాండా చారి, తదితరులు పాల్గొన్నారు.

# మానవత్వం చాటుకున్న కలెక్టర్

## దివ్యాంగురాలికి చేయూత

**ఖమ్మం, డిసెంబర్ 20 (నిఘా న్యూస్):** ఖమ్మం త్రీ టౌన్ జహీర్ పుర చౌరస్తాలో దివ్యాంగురాలు దుంగ్రోత్ కమల నాలుగు చక్రాల బండిపై పల్లీలు అమ్ముకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటుంది. అయితే ఖమ్మం నగరంలో కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ పర్యటిస్తున్న సందర్భంలో దివ్యాంగురాలు కమలమ్మ పల్లీ బండి వద్ద కారుతో ఆగారు. కలెక్టర్ అంటే ఎవ్వరో తెలియని కమల పల్లీలు కావాలా సార్ అని అడగటంతో ఓ చిరునవ్వు నవ్వారు కలెక్టర్. దివ్యాంగురాలు కమల కుటుంబ పరిస్థితిని ఆయన అడిగి తెలుసుకున్నారు. నేను మా అమ్మ మాత్రమే ఉన్నాం సార్ అంటూ తన దుర్భర జీవితాన్ని



వివరించింది. కమలమ్మ.స్పందించిన కలెక్టర్ నీ కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని మాట ఇచ్చి వెళ్లారు. తర్వాత మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్యకు ఫోన్ చేసిన కలెక్టర్ కమలమ్మకు రుణం అందించే ఏర్పాట్లు చేయాలని సూచించారు. దీంతో మెప్మా డీఎంసీ సుజాత, సీవో రోజా ఆధ్వర్యంలో స్థానికంగా ఉన్న బ్యాంక్ తో మాట్లాడి కేవలం ఐదురోజుల్లోనే రూ.లక్ష వ్యాపార రుణం చెక్కును గురువారం అందించారు. త్వరలో కమలతో కూరగాయాల వ్యాపారం ఏర్పాటు చేసేందుకు జిల్లా కలెక్టర్ కార్యాచరణ చేశారు. కలెక్టర్ చేసిన పనిని ప్రశంసిస్తూ నెటిజన్లు సోషల్ మీడియాలో ప్రశంసలు కురిపిస్తున్నారు.

# రాజ్యాంగ వ్యతిరేకులు బీజేపీ నేతలు

- అంబేద్కర్ ను అవమానిస్తు చేసిన వ్యాఖ్యలకు నిరసన లిమల్కాజిగిరి చౌరస్తాలో సిపిఎం ఆధ్వర్యంలో అమిత్ షా దిష్టి బొమ్మ దహనం
- మల్కాజిగిరి సిపిఎం నాయకులు కృపాసాగర్

**మల్కాజిగిరి, డిసెంబర్ 20 (నిఘా న్యూస్):** పార్లమెంట్ సమావేశాల సందర్భంగా రాజ్య సభలో కేంద్ర హెూం మంత్రి అమిత్ షా అంబేద్కర్ ను హేళన చేస్తూ చేసిన వ్యాఖ్యలకు నిరసిస్తు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం అమిత్ షా దిష్టి బొమ్మను మల్కాజిగిరి చౌరస్తాలో దహనం చేశారు. ఆయన రాజీనామా చేయాలని ఆ పార్టీ సీనియర్ నాయకులు కృపాసాగర్ డిమాండ్ చేశారు. రాజ్యాంగ బద్ధంగా ఎన్నికైన కేంద్ర హెూం మంత్రికి మతి భ్రమించి కారుకూతలు కూస్తున్నారని పార్లమెంటులో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్ ను అవమాన పరుస్తూ వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటని యావత్ భారత పౌరులను అవమానించారని అన్నారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ద్వారా ప్రతి ఒక్కరికి ఓటు హక్కును కల్పించింది. గతంలో ఆర్ఎస్ఎస్ భావజాలం కలిగిన బీజేపీ మూర?పు నేతలు అంబేద్కర్ చిత్రపటాన్ని కాళ్ళతో తొక్కి, జాతిని అవమానిచ్చిన సంఘటనలు ఉన్నాయన్నారు. కేంద్ర హెూం



మంత్రి పార్ల మెంటుకు క్షమాపణ చెప్పాలి, వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఇదే తీరు కొనసాలాగితే భవిష్యత్తులో ప్రజలు గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. మండల నాయకులు బంగారు నరసింగరావు మాట్లాడుతూ బీజేపీ మతోన్మాద అజెండాను అమిత్ షా బయట పెట్టాడని ఆయన మాటలు రాజ్యాంగ విరుద్ధం అన్నారు. గతంలో ఎన్నడూ ఇలాంటి అవమానకర సంఘటనలు చూడలేదన్నారు. దళిత బహుజన జాతులను కేంద్ర హెూం శాఖ మంత్రి అవమానించారు. దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని చెప్పారు. మండల నాయకులు శ్రీనివాస్ ప్రసంగిస్తూ బీజేపీ ప్రజా వ్యతిరేక విదానాలను ఖండించారు. మండల నాయకులు కొండల్ దాస్ గుప్తా, తదితరులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వంలో పెరిగిన అవినీతి

## మున్సిపల్ వైస్ చైర్మన్ పాత కోట బంగారు మునిరెడ్డి

**ప్రొద్దుటూరు, డిసెంబర్ 20 (నిఘా న్యూస్):** అధికారులు అవినీతి చేస్తే ఎమ్మెల్యే బదిలీ చేయించుకునే అవకాశం వుంది కదా అని మున్సిపల్ వైస్ చైర్మన్ పాతకోట బంగారు మునిరెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక వసంత పేటలోని వైసీపీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ నియోజకవర్గంలో కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన వెంటనే ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి అనుమతితో వచ్చిన అధికారులపై ఆరు నెలలకే బురద చల్లడం విడ్డూరంగా ఉందని విమర్శించారు. గత వైసిపి ప్రభుత్వంలో అవినీతి అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నాయని తమపై విమర్శలు చేసిన సంగతిని గుర్తు చేస్తూ, కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి ఆరు నెలల కాలంలో ప్రొద్దుటూరులో అవినీతి అసాంఘిక కార్యక్రమాలు పెరిగిపోయాయని విమర్శించారు. నియోజకవర్గంలో అవినీతి చేసే అధికారులపై సహించబోనని చెప్పిన ఎమ్మెల్యే ప్రస్తుతం జరుగుతున్న అవినీతి కనపడలేదా అని ప్రశ్నించారు. బియ్యం మాఫియాపై చర్యలు తీసుకుంటామని, బ్రాందీ షాపులలో ప్రభుత్వం నిబంధనల అతిక్రమిస్తే ఊరుకోనన్న వ్యాఖ్యలను మానుకుంటే మంచిదన్నారు. పైకి ఏమో నీతి వాక్యలు చెబుతూ మొత్తం టిడిపి నాయకుల అవినీతిపై మాట్లాడక పోవడం ఏమిటని ప్రశ్నించారు బ్రాందీ షాపులలో కూటమి నాయకులే ఒకరు



తాపమంటే మరొకరు అడ్డుపడుతున్నారని విమర్శించారు. ప్రతి శాఖలో ఆర్జిఐ దరఖాస్తులు చేసి సమస్యలు సృష్టించేది టిడిపినే, తిరిగి పరిష్కరించేది మీరే అని ఎద్దేవా చేశారు. దీనివల్ల ప్రొద్దుటూరులో అభివృద్ధి నిలిచి పోయిందని విమర్శించారు. ప్రొద్దుటూరు నియోజకవర్గంలో అవినీతిని కూకటి వేళ్ళతో తెగించి వేస్తానన్న ఎమ్మెల్యే వరద నియోజకవర్గంలో అవినీతి పెరిగిపోయిందని చెప్పడం దారుణమన్నారు. అధికార పక్ష నాయకుల తీరును ప్రజలు గమనించాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో వైసిపి యువ నాయకులు ద్వార్శల గురునాథరెడ్డి, నాయకులు గురివిరెడ్డి పాల్గొన్నారు.

# ముస్సిపాలిటీగా ఏదులాపురం

**ఖమ్మం, డిసెంబర్ 20 (నిఘా న్యూస్):** పాలేరు నియోజకవర్గంలో ఖమ్మం రూరల్? మండలం ఏదులాపురం కేంద్రంగా కొత్త మున్సిపాలిటీని ఏర్పాటు చేస్తున్నట్లు తెలంగాణ ప్రభుత్వం అసెంబ్లీలో ప్రకటించింది. పాలేరు శాసనసభ సభ్యుడు, రాష్ట్ర రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కృషితో ఏదులాపురం మున్సిపాలిటీ ఏర్పాటుకు శ్రీకారం చుట్టారు. సెప్టెంబర్?లో రాష్ట్ర మున్సిపల్? ఆడ్మినిస్ట్రేషన్? కమిషనర్? అండ్? డైరెక్టర్? గౌతమ్? ఇటీవల అధికారులకు సర్క్యులర్? జారీ చేసిన విషయం తెలిసిందే. దానికనుగుణంగానే జిల్లా కలెక్టర్? ముజుమిల్లాఖాన్? సదురు శాఖకు 12 గ్రామపంచాయతీలతో పాటు మ్యాప్? డ్రాఫ్ట్?ను తయారు చేసి ఫైనల్? అప్రూవల్? కోసం పంపడంతో సీఎం రేవంత్? రెడ్డి ఏదులాపురంతో పాటు మరో 12 మున్సిపాలిటీలను ప్రభుత్వం శుక్రవారం అసెంబ్లీలో ప్రకటించింది. మొత్తం రూరల్? మండలంలోని 12 పంచాయతీలతో ఏదులాపురం మున్సిపాలిటీగా నామకరణం చేశారు. దీంతో ఆయా గ్రామాలకు చెందిన ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. రూరల్? మండలంలోని పెద్దతండా, ఏదులాపురం, గుర్రలపాడు, వెంకటగిరి,



గుదిమళ్ల, పోలేపల్లి, మద్దులపల్లి, బారుగూడెం, గొల్లగూడెం, ముత్తగూడెం, మద్దులపల్లి, తెల్దారుపల్లి, రెడ్డిపల్లి పంచాయతీలను కలిపి మున్సిపాలిటీగా చేశారు. మొత్తం 12 పంచాయతీల్లో 42,128 ఓట్లతో అవతరించింది. పాలేరు నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మండల నాయకులతో సంప్రదింపులు జరిపి ఫైనల్? చేశారు. ఏదులాపురం మున్సిపాలిటీ ఏర్పాటైతే జిల్లాలో 12 గ్రామపంచాయతీలు తగ్గనున్నాయి. 2018 ఎన్నికల్లో సైతం పైన పేర్కొన్న పంచాయతీలను ఖమ్మం మున్సిపాలిటీలో కొన్నింటిని విలీనం చేశారు. విలీనం పై కొంత మంది కోర్టు మెట్లు ఎక్కారు. అనంతరం మరలా వాటిని పంచాయతీలుగాను గుర్తిస్తున్నట్లు అప్పటి ప్రభుత్వం ప్రకటించింది. అనాటి నుంచి నేటి వరకు పంచాయతీలకు ఎన్నికలు నిర్వహించక పోవడంతో ప్రత్యేకాధికారుల పాలన కొనసాగుతుంది. అయితే గత ప్రభుత్వమే నూతన మున్సిపాలిటీ చేస్తే ప్రజలకు బాగుండేది. దానిని ఆలోచన చేసిన కాంగ్రెస్? ప్రభుత్వం 12 పంచాయతీలతో నూతన మున్సిపాలిటీకి శ్రీకారం చుట్టింది. దీంతో పాలేరుకు సైతం ఓ మున్సిపాలిటీ కళ నేరవేరనుంది. జిల్లాలోని మిగిలిన నియోజకవర్గాల్లో ఒక్కో మున్సిపాలిటీ ఉంది. ఖమ్మానికి అతిసమీపంలో ఉన్న పాలేరులోనే ఇంత కాలం మున్సిపాలిటీ లేదు. ఖమ్మంకు దగ్గరగా ఉండటంతో ఈ ప్రాంతంలో వెంచర్?లు వెలిసి నూతన ఇండ్లు నిర్మితమయ్యాయి. వాటిలో మౌలికవసతుల కల్పన పంచాయతీలకు పెద్దతలనొప్పిగా మారింది. మున్సిపాలిటీ ఏర్పడితే బడ్జెట్? పెరిగి కాలనీలో ఉన్న సమస్యలను పరిష్కరించే అవకాశం ఉండనుంది. ఈ 12 పంచాయతీలను కలిపి మున్సిపాలిటీగా చేయడంతో అభివృద్ధికి అన్నిరకాలుగా సరితూకంగా ఉంటుందని మంత్రి శ్రీనివాసరెడ్డి ఆలోచనగా ఉన్నట్లు తెలుస్తోంది. మంత్రి పొంగులేటి కృషితోనే పాలేరు శాసనసభ సభ్యుడు, రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్?, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కృషితో రూరల్? మండలంలోని నూతన మున్సిపాలిటీని ఏర్పాటు చేశారు. మంత్రి ఆదేశాలతో చకచకా మున్సిపాలిటీకి కావాల్సిన అన్ని రకాల డ్రాఫ్ట్?లను అధికారులు రూపొందించి ప్రకటించడం జరిగింది. దీంతో పాలేరుకు ఉన్న మున్సిపాలిటీ లోటు కూడా తీరనుంది. నూతన మున్సిపాలిటీ ఏర్పాటుకు మంత్రి పొంగులేటితో నేరవేరిందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

## జాతీయ సాంస్కృతిక కార్యక్రమాల పోస్టర్ల విడుదల

### తిరుపతి ఎమ్మెల్యే అరణి శ్రీనివాసులు

**తిరుపతి, డిసెంబర్ 20 (నిఘా న్యూస్):** జాతీయ సాంస్కృతిక కార్యక్రమాల పోస్టర్లను తిరుపతి ఎమ్మెల్యే అరణి శ్రీనివాసులు తిరుపతి జిల్లా జనసేన పార్టీ రాజా రెడ్డి, తిరుపతి నగరపాలక జనసేన లీడర్లు మరియు గిరిజన నాయకులు బంజారా వైస్ ప్రెసిడెంట్ మాల్యా వెంకటేష్ నాయక్, బంజారా లీడర్లు చంద్రశేఖర్ నాయక్ వినోద్ నాయక్ సతీష్ సౌందర్య నాయక్ అలాగే రాజా నాయక్ కార్యక్రమంలో పాల్గొన్నారు. బి జె ఎస్,ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని ఈనెల 27 ,28న నిర్వహిస్తున్నటు వంటి సాంస్కృతిక కార్యక్రమాలకి కల్చరల్ డిపార్ట్మెంట్ మంత్రి కందుల దుర్గేష్ మరియు కల్చరల్ డిపార్ట్మెంట్ చైర్మన్, తేజస్విని, ఎమ్మెల్యేలు ఎంపీలు లీడర్లు అందరూ ఈ కార్యక్రమాన్ని విచ్చేస్తున్నారు. బంజారా జన్ సాంగ్ వ్యవస్థాపక అధ్యక్షులు మూడే హరి చౌహన్ నాయక్, బి జె ఎస్, వైస్ ప్రెసిడెంట్ వెంకటేష్ నాయక్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## అమిత్ షా దిష్టి బొమ్మ దహనం

### తూప్రాన్ అంబేద్కర్ యువజన సంఘం నాయకుల డిమాండ్



**తూప్రాన్, డిసెంబర్ 20 (నిఘా న్యూస్):** పార్లమెంట్ సాక్షిగా రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ గురించి అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్రమంత్రి అమిత్ షాను వెంటనే మంత్రిపదవి నుండి భర్తరఫ్ చేయాలని, అంబేద్కర్ కి పార్లమెంట్ సాక్షిగా క్షమాపణలు చెప్పాలని అంబేద్కర్ సంఘం నాయకులు డిమాండ్ చేశారు. అనంతరం తూప్రాన్ మున్సిపల్ అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి అమిత్ షా దిష్టి బొమ్మను దహనం చేశారు, కాసేపు రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. అంతేకాకుండా భారత రాజ్యాంగ నిర్మాత అయిన అంబేద్కర్ గురించి మాట్లాడిన విధానానికి అమిత్ షా క్షమాపణ కోరకపోతే జిల్లా వ్యాప్తంగా నిరసనలు, ధర్నాలు, రాస్తారోకోలు చేపడతామని అంబేద్కర్ యువజన నాయకులు హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో అంబేద్కర్ సంఘం అధ్యక్షులు పసుల నర్సింగరావు, ప్రధాన కార్యదర్శి గజ్జెల కృష్ణ, మామిడి వెంకటేష్, సత్య లింగం, సామల అశోక్, ఎర్రుపల లక్ష్మణ్, కొరబోయిన ప్రవీణ్ కుమార్, సర్గల నర్సిములు, దొంతి రాజు, దాసరి ఆంజనేయులు, పర్స పోచేందర్, తదితరులు పాల్గొన్నారు.

## హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్స్ సమస్యలను పట్టించుకోండి

### మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్ కు వినతి పత్రం ఇచ్చిన ఫోరమ్ నాయకులు

**మేడ్చల్ కలెక్టరేట్, డిసెంబర్ 20 (నిఘా న్యూస్):** తెలంగాణ నాన్ గజెటెడ్ ఆఫీసర్స్ యూనియన్ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అధ్యక్షులు బి రవి ప్రకాశ్, హాస్టల్



వెల్ఫేర్ ఆఫీసర్స్ ఫోరం ఆధ్వర్యంలో మేడ్చల్ మల్కాజగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్ పోట్రును కలిసారు. సంక్షేమ హాస్టళ్లలో అమలవుతున్న నూతన డైట్ విధానం(కామన్ మెనూ) అమలుతో హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్స్ కు ఎదురైతున్న క్షేత్రస్థాయి సమస్యలను, సవాళ్లను కలెక్టర్కు ఈ సందర్భంగా వివరిస్తూ సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తూ వినతి పత్రం ఇచ్చారు. కలెక్టర్ సానుకూలంగా స్పందిస్తూ సమస్యలను రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ నాన్ గజెటెడ్ ఆఫీసర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి భరత్ కుమార్, జిల్లా సంయుక్త కార్యదర్శి ధేరవాత్ రజిని, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్స్ కేంద్ర ఫోరమ్ ఉపాధ్యక్షుడు పాండు, సుధాకర్ రెడ్డి, తెలంగాణ నాన్ గజెటెడ్ ఆఫీసర్స్ యూనియన్, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్స్ ఫోరం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులు మద్దూరి మాణిక్యం, కార్యదర్శి కమల్ దాస్ తదితరులు పాల్గొన్నారు.

## మేడ్చల్ లో కాంగ్రెస్ నాయకుల నిరసన

**మేడ్చల్, డిసెంబర్ 20 (నిఘా న్యూస్):** కేంద్ర హెూం మంత్రి అమిత్ షా పార్లమెంట్ సాక్షిగా భారత రాజ్యాంగ సృష్టికర్త డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ మీద చేసిన వ్యాఖ్యలకు నిరసనగా మేడ్చల్ పట్టణంలోని డా.బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి అమిత్ షా వ్యాఖ్యలను ఖండించి డా"బి ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి కాంగ్రెస్ పార్టీ నాయకులు నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ బీజేపీ రాజ్యాంగాన్ని అగౌరవపరిచిందని భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ అంటే బీజేపీ నాయకులకు ఎంత ఏవగింపు ఉందో రాజ్య సభలో కేంద్ర హెూం మంత్రి అమిత్ షా మాటలు "అంబేద్కర్ ఫ్యాషన్ అయిందు, అంబేద్కర్ కు బదులు దేవున్ని స్మరిస్తే స్వర్గానికి వెళ్తారు" వింటే అర్థమవుతుందని. హెూం మంత్రి మాటల్లో అంబేద్కర్ నామ వాచికంపై వ్యంగం కనిపిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేముల శ్రీనివాస్ రెడ్డి,మేడ్చల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గోమారం రమణా రెడ్డి,మేడ్చల్ మున్సిపల్ కౌన్సిలర్స్ జాకట దేవరాజ్,కౌడే మహేష్ కురుమ,నారెడ్డి రవీందర్ రెడ్డి,మేడ్చల్ అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు దుర్గం శివ శంకర్ ముదిరాజ్,రేగు రాజు కురుమ,మేడ్చల్ మున్సిపాలిటీ యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లవంగు రాకేష్ వంజరి,మేడ్చల్ మున్సిపాలిటీ ఎన్ ఎస్ యూ ఐ అధ్యక్షులు గుండ శ్రీధర్ కురుమ,మేడ్చల్ మున్సిపాలిటీ ఎస్ సి సెల్ అధ్యక్షులు దండు శ్రీకాంత్ (చింటు),మేడ్చల్ నియోజకవర్గ ఏ బ్లాక్ ఎస్ సి సెల్ అధ్యక్షులు పానుగంటి మహేష్,మేడ్చల్ జిల్లా ఓ బిసి సెల్ అధ్యక్షులు గువ్వ రవి ముదిరాజ్,మేడ్చల్ అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఉదండపురం సత్యనారాయణ,గౌడవెల్లి గ్రామ మాజీ సర్పంచ్ జి. సురేందర్ ముదిరాజ్,సోమారం గ్రామ మాజీ సర్పంచ్ కరుణాకర్ రెడ్డి,మేడ్చల్ మున్సిపాలిటీ,మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రామన్నగారి సంతోష్ గౌడ్,బర్ల సంతోష్ ముదిరాజ్,కనకాల శివ కుమార్ (బిపిటి రాజు),నడికొప్పు రంజిత్ ముదిరాజ్,నడికొప్పు బాల మల్లేష్ ముదిరాజ్,మురళీ గౌడ్, బట్టు మధు,టైలర్ రాజు గౌడ్,నర్సింగ్ రావు,ఎర్ర విజయ్ రావు,రేగు సాయికిరణ్ కురుమ,పత్తి శంకర్,రాజబొల్లారం పాషా, మేడ్చల్ మున్సిపాలిటీ, మేడ్చల్ మండల కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, యువకులు,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయం

### రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు

### ప్రజా దర్బార్ కు వినతుల వెల్లువ

**శ్రీకాకుళం, డిసెంబరు 20 (నిఘా న్యూస్):** ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయం అని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. టెక్కలి నియోజక వర్గం



కోటబొమ్మాళి పార్టీ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన ప్రజా దర్బర్ నిర్వహించి ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. అప్పటికప్పుడు కొన్ని సమస్యలకు పరిష్కారం చూపారు. సంబంధిత అధికారులతో చరవాణిలో మాట్లాడి వీలున్నంత త్వరగా ప్రజలకు మేలు చేసేవిధంగా సత్వర చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. విధులలో అలసత్వం వద్దే వద్దని అన్నారు. ఉద్యోగ,ఉపాధి అవకాశాల కల్పన, మెరుగుదలే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని తెలిపారు. గ్రామీణ ప్రాంతాలలో మెరుగైన రీతిలో మౌలిక వసతుల కల్పనకు కట్టుబడి ఉన్నామని అన్నారు. సాగు,తాగు నీరు అందించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని ప్రజలకు వివరించారు. ప్రధానంగా ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని వినతులు వచ్చాయి. నూతన ఫించన్లు మంజూరు చేయాలని, నూతన గృహాలు మంజూరు చేయాలని ప్రజల నుంచి పెద్దెత్తున వినతులు అందాయి. ఉపాధి అవకాశాలు కల్పించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని, పారిశ్రామిక రంగాన్ని అభివృద్ధి చేసేందుకు అవసరమైన ప్రణాళిక తయారు చేస్తున్నట్లు వివరించారు. ఫించన్ల విషయంలో అర్హత ఉన్న వారికి నూతన ఫించన్ మంజూరు చేయడం జరుగుతుందని,అనర్హుల పింఛన్లు తొలగించే ప్రక్రియ జరుగుతుందని తెలిపారు. కూటమి చంద్రబాబు నాయుడు రూపొందించిన విజన్ 2047 డాక్యుమెంట్ అనుసరించి తామంతా పనిచేస్తున్నామని పునరుద్ఘాటించారు. రైతులకు మేలు చేసే విధంగా పాలన సంస్కరణల అమలు ఉంటుంది అని చెప్పారు. కింజరాపు హరివర ప్రసాద్, ఎల్.ఎల్.నాయుడు,బగాది శేషు తదితరులు పాల్గొన్నారు. ఇటీవల జిల్లా రైస్ మిల్లర్స్ సంఘం జిల్లా అధ్యక్షులు బోయిన బోయిన రమేష్ వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడుని మర్యాద పూర్వకంగా కలిసారు. వివాదాలకు అతీతంగా నీటి సంఘాల ఎన్నికలు నిర్వహించిన జిల్లా యంత్రాంగానికి శుభాకాంక్షలు చెబుతూ ఆయన అభినందించారు. అన్నా క్యాంటీన్ కు రూ.10 వేలు విరాళం కోటబొమ్మాళి కి చెందిన అల్లు రమేష్ తన కుమార్తె నిత్య శ్రీ జన్మదినం సందర్భంగా క్యాంటీన్ కు రూ.10 వేలు విరాళం రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడుకి అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి అభినందించారు. రాష్ట్రం ఖాళీగా ఉన్న వెటర్నరీ వైద్యుల ఉద్యోగాల భర్తీ చేయాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడుకి వినతిపత్రం అందజేశారు.

## మాదిగ విద్యార్థుల మహసభను జయప్రదం చేయండి

**లోకేశ్వరం, డిసెంబర్ 20 (నిఘా న్యూస్):** నిర్మల్ లో నీ ఏం ఎస్ ఫంక్షన్ హాల్లో ఈ సభ జరుగును కావున నిర్మల్ జిల్లా తానూర్ మండలం తో పాటు నియోజకవర్గంలోని ఏడు మండలాల్లోని మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ సభ్యులందరూ గ్రామ గ్రామం నుండి వేలాదిమందిగా



తరలిరావాలని మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ నియోజకవర్గం నాయకులు పెద్ద ఎత్తున వచ్చి పాల్గొనగలరనీ గైక్వాడ్ సాయినాథ్ తెలపారు. శనివారం తేదీ 21న మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా మహాసభ నిర్మల్ జిల్లా కేంద్రం లోని ఎం స్ ఫౌంక్షన్ హాల్ నిర్వహించడం జరుగుతుంది ముఖ్య అతిధులుగా మంద కృష్ణ మాదిగ పాల్గొంటారు ఇట్టి మహాసభకు ఉమ్మడి జిల్లా ఆదిలాబాద్ జిల్లా నుండి నిర్మల్ జిల్లా నుండి ముధోల్ నియోజకవర్గం నుండి మాదిగ విద్యార్థులు ఉపకులాల విద్యార్థులు, నిరుద్యోగులు పాల్గొని విజయవంతం చేయాలని తెలిపారు. ఏబిసిడి వర్గీకరణ కోసం మనం 30 సంవత్సరాల నుండి పోరాట చేసాం తెలంగాణ ప్రభుత్వం తొందరలోనే ఎస్ సి ల వర్గీకరణను వెంటనే అమలు చేయాలని కోరారు.



## పబ్లిసిటీ కోసం రాహుల్ గాంధీ దేవుళ్లను వాడుకోరు

### రాజకీయ లబ్ధి కోసం దేవుళ్లను వాడుకుంటున్న బిజెపి

### టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి

**సంగారెడ్డి, డిసెంబర్20 (నిఘా న్యూస్):** దేశారాజకీయాలు దేవుళ్ళ వైపు తిప్పి ప్రయోజనాలు పొందేలా బిజెపి చూస్తుంది. టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి అన్నారు. శుక్రవారం గాంధీ భవన్ లో మీ డియాతో మాట్లాడుతూ ప్రజల విశ్వాసాన్ని పొందేందుకు బీజేపీ దేవుళ్లను అడ్డం పెట్టుకొని రాజకీయలు చేస్తుందని పేర్కొన్నారు. రాహుల్ గాంధీకి దేవుడిని పబ్లిసిటీ కోసం వాడుకోవాల్సిన అవసరం లేదన్నారు. ఆయన ప్రతి రోజూ భగవంతుణ్ని ప్రార్ధిస్తారని కానీ దేవుళ్ళను ఎప్పుడూ ప్రచారం కోసం వాడుకోరని తెలిపారు. బీజేపీ మాత్రం దేవుడి పేరును రాజకీయ ఎజెండాగా వాడుకుంటోందన్నారు. అంబేద్కర్ రాజ్యాంగంపై బీజేపీ కుట్రలు చేస్తుందని ఆరోపించారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం వల్లే దేశ ప్రజలు ప్రశాంతంగా జీవిస్తున్నారని తెలిపారు. అబేద్కార్ రచించిన రాజ్యాంగంలో మోడీ, అమిత్ షా వంటి నేతలకు పదవులను వచ్చాయని తెలిపారు. బీజేపీ ఈ రాజ్యాంగాన్ని మార్చాలని ప్రయత్నిస్తోందన్నారు. దేశ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆయన హెచ్చరించారు.

**రాహుల్ గాంధీపై కుట్రలు మానుకోవాలి: జగ్గారెడ్డి**

రాహుల్ గాంధీపై బీజేపీ కుట్రలను ప్రస్తావిస్తూ జగ్గారెడ్డి, గత సంవత్సరం రాహుల్ గాంధీని పార్లమెంట్‌లో ఉండకుండా చేయాలని బీజేపీ కుట్రలు చేసింది. ఇప్పుడు కూడా ఆయనను పార్లమెంట్‌కు రాకుండా అడ్డుకుంటున్నారు. అయినప్పటికీ, రాహుల్ గాంధీ అంబేద్కర్ రాజ్యాంగాన్ని కాపాడేందుకు పోరాటం ఆపడం లేదన్నారు. అంబేద్కర్‌ను అవమానించిన అమిత్ షా క్షమాపణ చెప్పే వరకు ఆయన తన పోరాటం కొనసాగిస్తారని తెలిపారు. తెలంగాణ కాంగ్రెస్ పోరాటం చేయుటకు సిద్ధంగా ఉందన్నారు. రాహుల్ గాంధీ ఏ పిలుపు ఇచ్చినా తెలంగాణ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు సిద్ధంగా ఉన్నారన్నారు. జగ్గారెడ్డి వ్యాఖ్యలు తెలంగాణ రాజకీయ వర్గాల్లో సంచలనంగా మారాయి.

## ఇకపై మన్యంలో పర్యటిస్తా : పవన్ కళ్యాణ్



**విశాఖపట్నం, డిసెంబర్ 20 (నిఘా న్యూస్):** గత ప్రభుత్వం 500కోట్లు వెచ్చించి ఋషికొండ భవనం కట్టించింది కానీ తొమ్మిది కోట్లు పెట్టి మన్యంలో రోడ్లు వేయలేక పోయిందని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ విమర్శించారు. శుక్రవారం మన్యం జిల్లా మక్కువ మండలం బాగుజోలలో ఆయన తొమ్మిది కోట్లతో నిర్మిస్తున్న రోడ్డుకు శంకుస్థాపన చేశారు. ఇకపై నేను ప్రతి రెండు నెలలకు ఒకసారి మూడు రోజులు ఇక్కడ పర్యటించి గిరిజనుల సమస్యలు తెలుసుకుని పరిష్కరిస్తానని ఆయన పేర్కొన్నారు.

## భగాయత్‌లో భూ కబ్జాలు నేలమట్టం



**ఉప్పల్, డిసెంబర్ 20(నిఘా న్యూస్):** ఉప్పల్ భగాయత్ లో భూ బకాసురుడిపై అధికారులు కన్నెర చేశారు. కొన్ని సంవత్సరాలుగా భగాయత్ లోని హెచ్ఎండిఏ కు సంబంధించిన ఖాళీ స్థలాలను ఆక్రమించి, మడిగలను నిర్మిస్తూ మార్బుల్ షాపులకు అద్దెలకు ఇచ్చుకుంటున్న విషయం తెలిసిందే. భగాయత్ భూ బకాసురుడి భూకబ్జాలపై ఇటీవల ఉప్పల్ కార్పొరేటర్ రజిత రెడ్డి వరుసగా ఫిర్యాదులు చేయడంతో మున్సిపల్ అధికారులు స్పందించారు. శుక్రవారం భూ బకాసురుడికి సంబంధించిన భూ కబ్జాలపై అధికారులు చర్యలకు పూనుకున్నారు. కబ్జాలను ఒక్కొక్క దాన్ని గుర్తిస్తూ వాటిల్లో ఉన్న నిర్మాణాలను ఉప్పల్ డిప్యూటీ కమిషనర్ ఆంజనేయులు ఆధ్వర్యంలో తొలగించే పనులను చేపట్టారు. బకాసురుడి భూ కబ్జాలో చేపట్టిన అక్రమ నిర్మాణాలను తొలగించడంతో ప్రతి నెల వసూళ్లు చేస్తున్న లక్షల రూపాయల ఆదాయానికి అధికారులు గండి కొట్టారు. ఇదే కాకుండా హెచ్ఎండిఏలో ఖాళీ స్థలాల ఆక్రమణ, అక్రమ నిర్మాణాలపై కూడా అధికారులు సీరియస్ గా ఉన్నారు. భగాయత్ లో మరో భూ భూబకాసురుడు రాకుండా ఉండేందుకు క్రిమినల్ కేసులను కూడా బనాయించేందుకు ఇప్పటికే అధికారులు ఆ దిశగా చర్యలు చేపట్టారు.

# బోడుప్పల్‌లో అమ్మకానికి ప్రభుత్వ భూములు

**● కబ్జాలపై మేడిపల్లి తహసిల్దార్, బోడుప్పల్ మున్సిపల్ కమిషనర్ కు ఫిర్యాదు ● బోడుప్పల్ అఖిల పక్ష కమిటీ అధ్యక్షుడు ఎల్లగొని బాలరాజు గౌడ్**





**మేడిపల్లి, డిసెంబర్ 20 (నిఘా న్యూస్):** ప్రభుత్వ భూములలో అక్రమ నిర్మాణాలను కూల్చి వేసి ప్రభుత్వ భూములను పరిరక్షించాలని బోడుప్పల్ అఖిలపక్ష కమిటీ అధ్యక్షుడు ఎల్లగొని బాలరాజు గౌడ్ కోరారు. శుక్రవారం మేడిపల్లి తహసిల్దార్ హసీనా, బోడుప్పల్ మున్సిపల్ కమిషనర్ రామ లింగంను అఖిలపక్ష కమిటీ సభ్యులు కలిసి ప్రభుత్వ భూముల్లో నిర్మిస్తున్న అక్రమ కట్టడాలపై ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బోడుప్పల్ కార్పొరేషన్ పరిధిలో రోజురోజుకు అక్రమ కట్టడాలు మితిమీరిపోతున్నాయన్నారు. ప్రభుత్వ భూమిని కొంతమంది స్వార్థపరుల కాంణంగా రోజు రోజుకు కుంచించుకు పోతుందని ఇలాగే కొనసాగితే భవిష్యత్తులో బోడుప్పల్ కార్పొరేషన్ ప్రజలకు అవసరాలకు భూమి లేకుండా పోతుందన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో మాజీ మంత్రి అండదండలతో ప్రభుత్వ భూమిని అప్పనంగా దోచుకొని అమాయక ప్రజలకు అమ్మి సొమ్ము చేసుకున్న నాయకులు ప్రభుత్వం మారడంతో వారు చేసిన అక్రమాలను కప్పిపుచ్చుకునేందుకు కబ్జాలు కాపాడుకునేందుకు కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. గతంలో లాగే ఇప్పుడు కూడా ఉన్న ప్రభుత్వ భూమిని స్వాహా చేస్తుండడంతో కాంగ్రెస్ ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తుందనే ఉద్దేశ్యంతో మేయర్ ఈ నిర్ణయం తీసుకుంటున్నట్లు తెలుస్తుండగా అధికారులు దానిని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వ భూమిని కాపాడాలన్నారు. నిరుపేదలు ఎవ్వరూ కూడా దళారుల మాటలు నమ్మి ప్రభుత్వ భూమిలో ఏలాంటి కొనుగోళ్ళు చేయవద్దని తెలిపారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష కమిటీ ప్రధాన కార్యదర్శి చీరాల జంగయ్య, కోశాధికారి బత్తుల సత్యనారాయణ యాదవ్, సాయిని అమృతం, ఏనుగు లక్ష్మయ్య, రాపోలు శంకరయ్య, రాపోలు రామస్వామి, రాపోలు ఐలయ్య,వెంకటేష్ గౌడ్, బోడగళ్ల సదానంద్ తదితరులు పాల్గొన్నారు.

# తోటకూర హామీతో దీక్ష విరమణ

**మధ్యంతరంగా నిలిచిపోయిన ఘ ట్ కేసర్ రైల్వే వంతెనను పనులను పూర్తి చేయిస్తా : వజ్రేష్ యాదవ్**



**ఘట్‌కేసర్, డిసెంబర్ 20 (నిఘా న్యూస్):** ఘట్కేసర్ మున్సిపాలిటీ కేంద్రంలోని గత 12 సంవత్సరాల నుండి పనులకు నోచుకోక మధ్యంతరంగా నిలిచిపోయిన ఘట్కేసర్ రైల్వే వంతెన పనులను వీలైనంత త్వరలో పూర్తి చేయిస్తానని మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి తోటకూర వజ్రేష్ యాదవ్ హామీ ఇచ్చారు. ఘట్కేసర్ మున్సిపాలిటీలో ఐక్య కార్యాచరణ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రైల్వే వంతెన పని పూర్తి అయ్యేవరకు చేస్తున్న రిలే నిరాహార దీక్ష శుక్రవారానికి 20 వ రోజుకు చేరుకుంది. ఈ దీక్షలో యూనివర్సల్ యూత్ అసోసియేషన్ గుండంపల్లి వెంకటేశ్వర చారి, జిట్టా సాయికుమార్, దేగల వెంకటేష్, రంగు ఆంజనేయులు చారి, భాను కా నవీన్ కుంభం ప్రసాద్ శివ భార్గవ్ లు రిలే నిరాహార దీక్షకు కూర్చున్నారు. వీరి దీక్షను విరమింప చేయడానికి వచ్చిన వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ ఐదు సంవత్సరాలు ఎంపీగా ఐదు సంవత్సరాలు ఎమ్మెల్యేగా ఈ పది సంవత్సరాలు అధికారంలో ఉన్న చామకూర మల్లారెడ్డి ఒక్కరోజు కూడా ఈ రైల్వే వంతెన విషయమై మాట్లాడింది లేదని విమర్శించారు. ఏ ఒక్క రోజు కూడా రైల్వే వంతెన పనులపై చిత్తశుద్ధితో పనిచేయలేదు అన్నారు. నేడు రాష్ట్రంలో అధికారం పోగానే ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే వెంటనే ఆ అంశంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి దృష్టి సారించి కాంట్రాక్టర్లతో మాట్లాడడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వంలో 10 సంవత్సరాల నుండి ఎందుకు పనులు ఆగి ఉన్నాయో చెప్పే దమ్ము లేక ప్రజలకు కలిబొల్లి మాటలు చెబుతూ తప్పుదోవ బట్టిస్తున్నారని విమర్శించారు. కేంద్రంలో బిజెపి అధికారంలో ఉన్నప్పటికీ ఈ సమస్యపై ఎంపీ రాజేందర్ ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. అనంతరం దీక్షలో కూర్చున్న వారికి నిమ్మ రసాన్ని ఇచ్చి దీక్షను విరమింప చేశారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి, ఘట్కేసర్ మున్సిపల్ చైర్మన్ ముల్లి పావని యాదవ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు వేముల మహేష్ గౌడ్ వివిధ పార్టీల నాయకులు బండారి శ్రీనివాస్ గౌడ్, మెరుగు నరేష్ గౌడ్, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# లాభం కోసమే మైదుకూరు రోడ్డు విస్తరణ



**ప్రొద్దుటూరు, డిసెంబర్ 20 (నిఘా న్యూస్):** కొత్తపల్లి పంచాయతీ సర్పంచ్ కొనిరెడ్డి శివచంద్రారెడ్డి అవినీతి చేయడమే పరిపాటిగా చేసుకున్నారని మున్సిపల్ వైస్ ఛైర్మన్ పాతకోట బంగారు మునిరెడ్డి ఆరోపించారు. శుక్రవారం స్థానిక వసంత పేటలోని వైసీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కొత్తపల్లి పంచాయతీ సర్పంచ్ కొనిరెడ్డి శివచంద్రారెడ్డి కేవలం ఆయనకు మామూళ్ళు ఇచ్చే వారికి సమీపంలో మాత్రమే రోడ్లు వేయిస్తున్నారని, అమృత నగర్‌లో రోడ్లు, కాల్వలు, మౌలిక సదుపాయాలు కల్పించాల్సి వున్నా పట్టించుకోవడం లేదని, కానీ కెవిఆర్ కాలనీలో ఆయనకు ముడుపులు ముట్టిన చోట కేవలం మూడు ఇళ్ళు వున్నా రోడ్ల నిర్మాణం చేపట్టారని వివరించారు.

అంతేకాకుండా అపార్ట్మెంట్ల వద్ద కుళాయి కనెక్షన్లకు కొన్ని లక్షల రూపాయల మేర ఆయన డిమాండ్ చేశారని వివరించారు. ఆయన స్వలాభం కోసమే మైదుకూరు రోడ్డు విస్తరణ చేపట్టారని, ఇటీవల ఆయన తెలిపినట్లు అక్కడ పనులు ఆయన కాదని, అధికారులే నిలిపివేశారని తెలిపారు. టెండర్ల విషయంలోనూ ఆయన అవినీతికి పాల్పడుతున్నారని ఆరోపించారు. అమృత నగర్, ప్రకాష్ నగర్, వివేకానంద నగర్, మీనాపురం ప్రాంతాలలో మౌలిక సదుపాయాలు లేని ప్రజలు కూడా సర్పంచ్ కు సమర్పించుకుంటేనే సదుపాయాలు కల్పిస్తారని స్పష్టం చేశారు. ఇంతటి అవినీతికి అధికార పార్టీ సర్పంచ్ పాల్పడితే ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి గుర్తించరా అని ప్రశ్నించారు. తాను కొత్తపల్లి పంచాయతీ సర్పంచ్ కొనిరెడ్డి శివచంద్రారెడ్డి అవినీతిని నిరూపిస్తే ఆయన రాజీనామా చేయాలని, నిరూపించని పక్షంలో తాను కౌన్సిలర్, వైస్ ఛైర్మన్ పదవులకు రాజీనామా చేస్తానని సవాల్ విసిరారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ పేరం సునీత, నాయకులు లక్ష్మినారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రిని కలిసిన మల్కాజ్గిరి ఎమ్మెల్యే

**నియోజకవర్గ సమస్యలను పరిష్కరించాలని వినతి పత్రం**



**మల్కాజిగిరి, డిసెంబర్ 20 (నిఘా న్యూస్):** మల్కాజిగిరి నియోజక వర్గం అల్వాల్ సర్కిల్ మచ్చ బొల్లారం డివిజన్ పరిధి ఏడు కాలనీలు గ్రీన్ లాండ్స్ కాలనీ, గంగా అవెన్యూ, శ్రీనివాసిక కాలనీ సాన్వి ప్రైడ్ హెూమ్స్ ఎంఈఎస్ కాలనీ, ఎంహెచ్ఆర్ కాలనీల్లో తీవ్రమైన స్టార్మ్ వాటర్ డ్రైన్ సమస్యను పరిష్కరించాలని మెట్రో రైలు ప్రాజెక్టు మల్కాజిగిరి ప్రజలకు అందుబాటులో లేక ప్రజలు ఇబ్బంది పడుతున్న విషయాన్ని మల్కాజిగిరి నియోజకవర్గం ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ప్యారడైజ్ నుండి కండ్లకోయ వరకు 22 కిలోమీటర్లు, తార్నాక నుండి కీసర వరకు 20 కిలోమీటర్లు, బోయిన్ పల్లి నుండి గండి మైసమ్మ వరకు 21 కిలోమీటర్లు, జెబిఎస్ నుండి శామీర్ పేట్ వరకు 22 కిలోమీటర్ల, మెట్రో రైల్ కనెక్టివిటీ ని మల్కాజిగిరి ప్రజల రవాణ సౌకర్యం కోసం అందుబాటులోకి తేవాలని, మచ్చ బొల్లారం జోన్నబండలోని 582 ఆండ్ 583 సర్వే నెంబర్లలోని 55 ఎకరాల ప్రభుత్వ భూమి కబ్జాలకు గురవుతుందని, పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఫలితంలేదని అక్కడ 50 ఏళ్ళ నుండి నివసిస్తున్న పేద వడ్డెర కులస్తులకు న్యాయం జరిగేలా చొరవ తీసుకోవాలని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి కోరుతూ ఎమ్మెల్యే వినతి పత్రం ఇచ్చారు.

## బాలికల హాస్టల్లో అగ్ని ప్రమాదంపై విచారణ జరిపించండి

**ఎమ్మార్వో వీర బాయికి వినతి పత్రాన్ని సమర్పించిన న్యాయవాది దేవరుప్పల**



**అంబర్‌పేట, డిసెంబర్ 20 (నిఘా న్యూస్):** అంబర్ పేట తురాబ్ నగర్ లోని ప్రభుత్వ మైనారిటీ బాలికల రెసిడెన్షియల్ హాస్టల్లో గురువారం అర్ధరాత్రి జరిగిన అగ్ని ప్రమాద ఘటనపై పూర్తిస్థాయి విచారణ జరపాలని న్యాయవాది దేవరుప్పల శ్రీకాంత్ ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు శుక్రవారం అంబర్ పేట ఎమ్మార్వో వీర బాయికి ఆయనవినతి పత్రాన్ని సమర్పించారు. నిర్మాణ దశలో ఉన్న భవనంలో ఎలాంటి జాగ్రత్తలు తీసుకోకుండా మైనార్టీ హాస్టల్ ను నడుపుతున్నారని ఆయన పేర్కొన్నారు. విద్యార్థినులు ఉండే ఈ హాస్టల్లో ఫైర్ సేఫ్టీ నిబంధనలను ఎక్కడ పాటించలేదని ఆరోపించారు. రాత్రి జరిగిన అగ్ని ప్రమాద ఘటనతో విద్యార్థినిలు తీవ్ర ఆందోళనకు గురయ్యారని ఆయన తెలిపారు. నిర్మాణ దశలో ఉన్న భవనంలో ఎలాంటి ఫైర్ సేఫ్టీ జాగ్రత్తలు తీసుకోకపోవడం వల్లే ప్రమాదం జరిగిందని ఆయన ఆరోపించారు. విద్యార్థుల భవిష్యత్తు,ప్రాణాలను దృష్టిలో పెట్టుకుని ఘటనకు కారణమైన భవన యాజమాన్యం మీద చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. అదేవిధంగా జనవాసాల మధ్యలో ఉన్న హాస్టల్ భవనాన్ని వేరే చోటుకు మార్చాలని భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని శ్రీకాంత్ కోరారు.

## కళ్యాణి డ్యామ్... నీటి మట్టాన్ని పరిశీలించిన కమిషనర్



**తిరుపతి, డిసెంబర్20 (నిఘా న్యూస్):** తిరుపతి నగరానికి త్రాగునీరు అందించే కల్యాణి డ్యామ్ నందు నీటి మాట్టాన్ని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య శుక్రవారం ఇంజినీరింగ్ అధికారులతో కలసి పరిశీలించారు. కళ్యాణి డ్యామ్ 900 ఎం.సి.ఎఫ్.టి. సామర్థ్యం కలిగి ఉందని, ప్రస్తుతం 310 ఎం.సి.ఎఫ్.టి. ల నీటిమట్టం ఉందని, ఇన్ ఫ్లో, ఔట్ ఫ్లో తదితర విషయాలను ఇంజినీరింగ్ అధికారులు కమిషనర్ కు వివరించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలోని ప్రజలకు త్రాగునీటి ఇబ్బందులు రాకుండా చూడాలని అన్నారు. ప్రస్తుతం ఉన్న నీరు ఆరు, ఏడు నెలల వరకు సరఫరా అయ్యే అవకాశం ఉందని అన్నారు. వర్షపునీరు పెద్ద ఎత్తున కల్యాణి డ్యామ్ కు చేరితే ప్రజలకు ఇబ్బందులు ఉండవని అన్నారు. కళ్యాణి డ్యామ్ నుండి నీరు సరఫరా అయ్యే పైప్ లైన్లు ఎప్పటికప్పుడు పరిశీలించాలని, ఎక్కడ నీరు వృధా కాకుండా చూడాలని అన్నారు. ఎక్కడైనా పైప్ లైన్ మరమ్మత్తులు ఉంటే చేయించాలని అధికారులను ఆదేశించారు. కమిషనర్ వెంట మునిసిపల్ ఇంజినీర్ గోమతి, డి.ఈ. మధుకుమార్ తదితరులు ఉన్నారు.

# హెచ్‌పి గ్యాస్ ఏజెన్సీ అక్రమ దందా

- **శ్రీ వెంకటేశ్వర గ్యాస్ ఏజెన్సీ అనుమతులు రద్దు చేయాలి లిపౌరసరఫరాల శాఖ అధికారులకు విజ్ఞప్తి**
- **గ్యాస్ ఏజెన్సీ అదనపు వసూళ్లపై మడుపల్లిలో మహిళల నిరసన**



**మధిర, డిసెంబర్ 20(నిఘా న్యూస్):** హెచ్.పీ గ్యాస్ సిలిండర్ డెలివరీ బాయ్స్ రూపంలో మధిర శ్రీ వెంకటేశ్వర గ్యాస్ ఏజెన్సీ వారు వినియోగదారుల నుండి ఒక సిలిండర్ పై నిర్ణీత ధర కంటే రూ.25 ఎక్కువ వసూళ్లు చేస్తున్నారని సామాన్యుల వద్ద నుండి అక్రమంగా వసూళ్లు చేస్తున్న మధిర శ్రీ వెంకటేశ్వర గ్యాస్ ఏజెన్సీ అనుమతులు రద్దు చేయాలని మధిర మున్సిపాలిటీ పరిధి మడుపల్లి గ్రామ మహిళలు పౌర సరఫరాల శాఖ అధికారులకు విజ్ఞప్తి చేశారు. శుక్రవారం మడుపల్లి గ్రామంలో గ్యాస్ బండతో స్థానిక మహిళలు గ్యాస్ ఏజెన్సీ తీరుపై నిరసన తెలిపారు. సిలిండర్ ధర రూ.825 ఇది బిల్లుపై సైతం స్పష్టంగా ఉంటుంది.కానీ సిలిండర్‌ను డోర్ డెలివరీ చేసే బాయ్స్ రూపంలో గ్యాస్ ఏజెన్సీ వారు మాత్రం వినియోగదారుల నుంచి రూ.850వసూలు చేస్తున్నారు అని మహిళలు చెబుతున్నారు. అంటే ఇది నిర్ణీత ధర కంటే రూ.25అదనం అని, గ్యాస్ తీసుకున్న ప్రతిసారి 25రూపాయలు నుండి 30 రూపాయలు వరకు వసూలు చేస్తున్నారని చెబుతున్నారు. అదనంగా ఎందుకు ఇవ్వాలని ఎవరైనా ప్రశ్నిస్తే సిలిండర్ సరఫరా సమయంలో చుక్కలు చూపిస్తున్నారని సదరు వినియోగదారుడి వివరాలను నోట్ చేసుకుని ఆలస్యంగా సిలిండర్లు పంపిణీ చేస్తున్నారని చెబుతున్నారు. గతంలో కూడా ఇ-కేవైసీ పేరుతో అక్రమంగా వసూలు చేశారని చెబుతున్నారు. ఏజెన్సీ నుంచి ఐదు కిలోమీటర్ల దూరం వరకు ఉచితంగా డోర్ డెలివరీ చెయ్యాలి కానీ గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులు సామాన్యుల్ని దోసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.దీనిపై పౌరసరఫరాల శాఖ అధికారులు స్పందించి గ్యాస్ వినియోగదారుల నుంచి అదనపు చార్జీలు వసూళ్లు చేస్తున్న శ్రీ వెంకటేశ్వర హెచ్ పి గ్యాస్ అనుమతులను రద్దు చేయాలని కోరారు.ఈ నిరసనలో పాల్గొన్న హెచ్పీ గ్యాస్ వినియోగదారులు సిరివేరు బసమ్మ, వెంకటలక్ష్మి, వెంకట్రావమ్మ కృష్ణమ్మ,సుగుణ,వీరమ్మ లక్ష్మి,సత్యవతి అన్నవరపు సత్యనారాయణ తదితరులు ఉన్నారు.

Printed Published by Ch.Srinivas, Printed at M/s Apsara Printing Works, H.No. G9 Ground Floor, Maruti Complex, Nagole Cross Road, Hyderabad, Telangana India - 500068.
Editor : Ch.Srinivas RNI Reg.No.APTEL/2010/35098. Phone: +91 90142 77465 email: nighareporters@gmail.com